# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 19 -11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:295 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రిటైర్మెంట్ తేదీ ప్రకటించిన నటి తులసి

ప్రముఖ నటి, ఎన్నో చిత్రాల్లో తల్లి పాత్రలతో మెప్పించిన తులసి తన సినీ ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీతో తాను నటన నుంచి వైదొలగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.




# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి

- దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి: రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్న సీఎం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం)

దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెూటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోంది



## మదీనా చేరుకున్న మంత్రి అజారుద్దీన్ బృందం

- మదీనా బస్సు ప్రమాద బాధితులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలో మదీనాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం)

సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 45 మంది ఉమ్రా యాత్రికుల కుటుంబాలకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం మంగళవారం మదీనా నగరానికి చేరుకుంది. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫియుల్లా, ఏఐఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌లతో కూడిన ఈ బృందం.సౌదీ అధికారులు మరియు జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంతో సమన్వయం చేసుకుంటోంది.



## షేక్ హసీనాకు ఉరిశిక్ష ఖరారు

- గత ఏడాది జరిగిన అల్లర్ల కేసులో షేక్ హసీనాకు మరణశిక్ష
- చట్టానికి ఎవరు అతీతులు కాదన్న యూనస్
- తీర్పు వెలువడిన సమయంలో చప్పట్లతో మార్మోగిన హాలు

నవంబర్18,(నిజం చెపుతాం)

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించడంపై బంగ్లాదేశ్ తాత్కాలిక అధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. ఈ తీర్పును ఆయన స్వాగతించారు. చట్టం అందరికీ సమానమేనని ఆయన పేర్కొన్నారు. "అధికారంతో సంబంధం లేకుండా ఎవరూ చట్టానికి అతీతులు కారు అని ఈ తీర్పు స్పష్టం చేసింది" అని ఆయన తెలిపారు.



## నేడు ప్రధాని మోదీ పుట్టపర్తి పర్యటన

- ఏర్పాట్ల పర్యవేక్షణకు ముగ్గురు ఐఏఎస్ అధికారుల నియామకం
- సమీప జిల్లాల జేసీ, డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు

అమరావతి,నవంబర్18,(నిజం చెపుతాం)

సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 19న పుట్టపర్తిలో పర్యటించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రధాని పర్యటన సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.

# మారేడుమిల్లి అడవుల్లో కాల్పుల మోత..

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు





ఖమ్మం బ్యూరో,నవంబర్18, (నిజం చెపుతాం)

మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు.




## రైతులు ఎవరూ అధైర్య పడకండి

- పత్తి రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆదిలాబాద్ ,నవంబర్18,(నిజం చెపుతాం)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం కేటీఆర్ రైతులతో మాట్లాడుతూ... రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు.



## పసిడి దిగుమతుల్లో ఆల్-టైమ్ రికార్డు

- అక్టోబరులో మూడింతలు పెరిగిన భారత్ పసిడి దిగుమతులు
- పండగలు, పెళ్లిళ్ల సీజన్‌తో భారీగా పెరిగిన గిరాకీ
- వెండి దిగుమతుల్లో ఏకంగా 529 శాతం వృద్ధి

హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం)

దేశంలో బంగారం దిగుమతులు అక్టోబరు నెలలో సరికొత్త రికార్డు సృష్టించాయి. గతేడాదితో పోలిస్తే ఏకంగా మూడింతలు పెరిగి 1,472 కోట్ల డాలర్లకు (సుమారు రూ.1,30,404 కోట్లు) చేరాయి. 2024 అక్టోబరులో ఇవి కేవలం 492 కోట్ల డాలర్లుగా ఉన్నాయి.

# రాష్ట్రమంతా చలి పంజా..

- తెలంగాణను వణికిస్తున్న తీవ్రమైన చలి
- ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- మరో మూడు రోజుల పాటు కొనసాగనున్న చలిగాలులు
- గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,నవంబర్18,(నిజం చెపుతాం)



తెలంగాణ రాష్ట్రంపై చలిపులి పంజా విసురుతోంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు చలికి గజగజ వణికిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి.ఆదివారం రాత్రి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో అత్యల్పంగా 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.

## తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు

- సీఎం చంద్రబాబు ఆదేశాలతో సామాన్య భక్తులకు ప్రాధాన్యం
- మొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు



శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త అందించింది. ఈ ఏడాది వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని నిర్ణయించింది. డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులు స్వామివారిని దర్శించుకోవచ్చని ప్రకటించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈసారి సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.

# పుట్టపాక ప్రజల మంచినీటి కష్టాలను తీర్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,నవంబర్18,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో నీటి మోటార్ లుపాడైపోయి తీవ్ర మంచినీటి కొరతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.ఈ విషయాన్నిగజం సత్యనారాయణ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియజేశారు.వెంటనే స్పందించిన శాసనసభ్యులు రెండు కొత్త మోటార్ లను సాంక్షన్ చేశారు.రెండు మోటార్లను పాడైపోయిన బోర్ల వద్ద బిగించి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ నేపథ్యంలో పుట్టపాక గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నోముల మాధవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




కరంటోతు శ్రీను నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్యా నాయక్,గంజి కృష్ణయ్య,గజం సత్యనారాయణ,పిట్ట కృష్ణ,గంజి వెంకటేశం,పెంబల్ల కృష్ణ,కొత్త విజయ్,దోటి యాదయ్య,దేప దామోదర్ రెడ్డి,ఈదుల రాజు,మర్రి సత్తిరెడ్డి,దోటి శేఖర్,దోటి దశరథ,తదితరులు,పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మునుగోడు ఎమ్మెల్యే





**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్,నవంబర్18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామ మాజీ సర్పంచ్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మృతి చెందగా,చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని ఆయన నివాసానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేరుకుని భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,అంతటి బాలకృష్ణ గౌడ్,మరియు తదితర మున్సిపల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వర దేవాలయంలో ఘనంగా శివ పంచాక్షరి యజ్ఞం, అన్నదాన కార్యక్రమం





సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 18,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేశ్వర దేవాలయంలో మంగళవారం రోజు మాస శివరాత్రి సందర్భంగా శివ పంచాక్షరి యజ్ఞం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపెల్లి కుచేల్,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిరియాల రాజరత్నం,ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఏల నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శిలు మాకం శ్రీనివాస్,కర్నాటి నవీన్ కుమార్,కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి,దోర్నాల అంజయ్య,పున్న విజయ్ కుమార్,మాకం రామకృష్ణ,సూరపల్లి రాములు,సింగం భాస్కర్,ఆలయ పూజార్లు చిట్యాల వెంకటేశం,పంతులు చిట్యాల నరేష్,పంతులు,పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల దూరంగా ఉండాలి



**-మున్సిపల్ కమిషన్ శ్రీనివాస్**

ఆలేరు నవంబర్ 18 (నిజం చెపుతాం)సి.డి.ఎం.ఎ ఆదేశాల ప్రకారం సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించే దిశగా నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్.ఎం.బి.ఏ) కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.యువతను మాదక ద్రవ్యాల ప్రభావం నుండి దూరంగా ఉంచడం,కుటుంబాలు%-%సమాజం సురక్షితంగా ఉండేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు.కార్యక్రమంలో అధికారులు కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం కుటుంబాలను,సమాజాన్ని ఎలా దుష్ప్రభావితం చేస్తుందో తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ నివారణకు అవగాహన కార్యక్రమాలు,కౌన్సెలింగ్ సేవలు మరియు సమాజంలో నేరుగా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్ మోహన్,వార్డు అధికారులు,ఆర్పీ లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించిన చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్

చౌటుప్పల్,నవంబర్18 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజలు,స్టేషన్ సిబ్బందితో కలసి మంగళవారం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ...**

నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ.. నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని



అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను జైహింద్.అని ప్రతి ఒక్కరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలను బహిరంగ ప్రదేశాలకు తరలించాలని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ కు వినతి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 18, (నిజం చెపుతాం) :-పురపాలక కేంద్రంలో రోడ్డుపై ఉన్న మద్యం దుకాణాలను బహిరంగ ప్రదేశాలకు తరలించాలని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గారిని కలిసి భూదాన్ పోచంపల్లి పట్టణానికి దూరంగా మద్యం దుకాణాలను తరలించాలని మంగళవారం నేతాజీ యువజన సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాల రోడ్డుపై ఉండడంతో పర్యాటక ప్రదేశంలో పర్యాటకులతో పాటు విద్యార్థులకు మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. అక్రమ ట్రాఫిక్ తో రోడ్డుపై వాహనాలు నడపలన్న చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని వారు తెలియజేశారు.వెంటనే బహిరంగ ప్రదేశాలకు మద్యం దుకాణ తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి




మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, నేతాజీ యోజన సంఘం గౌరవ అధ్యక్షులు సార బాలయ్య గౌడ్, నేతాజీ సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ ముదిరాజు, కోశాధికారి వంగూరి రాజు, పూల నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# నల్లగొండ జిల్లాలో ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన మునుగోడు తొలి పిఎసిఎస్ సహకార సంఘం

ఘునుగోడు నవంబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ మరో విశిష్టమైన మైలురాయిని అందుకుంది. ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ 9001:2015 నాణ్యతా నిర్వహణ సర్టిఫికేషన్ ను హెచ్ఎం వై ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ నుండి సాధించింది. ఈ సర్టిఫికేట్‌ను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నల్లగొండ డిసిసిబి చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు...




# ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి

**- అలవాల రాజా మాదిగ**

భద్రాచలం నవంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కార్తీక మాసం సందర్భంగా నర్సాపురం గ్రామం లోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబంధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తుల వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల



నుండి దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నారని అన్నారు ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని,దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్నిటిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# గ్రంథాలయాలు విద్యార్థుల మనోవికాస కేంద్రాలు

**-విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య**



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 18, (నిజం చెపుతాం) :గ్రంథాలయాలు విద్యార్థుల మనోవికాస కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య అన్నారు. విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విజ్ఞాన ధార లైబ్రరీలో మంగళవారం విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా పుస్తక ప్రదర్శన, వ్యాస రచన పోటీలు, క్విజ్ పోటీలు, పోస్టర్ పోటీలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలను సందర్శిస్తూ పుస్తక పఠనం చేయడం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలన్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గలేదన్నారు. ఎందుకంటే పుస్తకాలు ఇస్తున్న లోతైన జ్ఞానం, విశ్లేషణాశక్తి, ఆలోచనా సంపత్తి అమూల్యమైందని పేర్కొన్నారు.ఉన్నత సమాజ నిర్మాణానికి గ్రంథాలయాలే మార్గం: విజ్ఞాన్స్



యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు సమున్నత సమాజ నిర్మాణానికి గ్రంథాలయాలే చక్కటి మార్గాన్ని నిర్దేశిస్తాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. గ్రంథాలయాలున్న ప్రాంతాల్లో మనుషుల్లో అవగాహన, చైతన్యం ఎక్కువగా కనిపిస్తాయని అభిప్రాయపడ్డారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. మంచి కెరీర్‌తో పాటు మంచి విలువలను పాటించాలంటే మంచి పుస్తకాలను చదవాలని విద్యార్థులకు చెప్పారు. విజ్ఞాన్ యూనివర్సిటీలోని విజ్ఞాన ధార లైబ్రరీలో వేల పుస్తకాలు ఉన్నాయని, అలాగే ఇక్కడ డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉందని వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

# టిఆర్ఎస్ ( డి) అధికారంలోకి రావడమే ముఖ్య లక్ష్యం

**- టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం నవంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ (డి) ఫిబ్రవరిలో చేపట్టే ప్రజా చైతన్య పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, ప్రజా సమస్యలనే మేనిఫెస్టోగా రూపొందించి 2029 జనరల్ ఎలక్షన్ లో పోటీ చేస్తాం. తెలంగాణలో అధికారంలోకి వస్తాంసామాజిక తెలంగాణ సాధించబడలేదు. సామాజిక తెలంగాణ అనే పదం తెలంగాణలో లేనేలేదు. బహుజన వాదం బలపడలేదు. ఏ వర్గము సంతోషంగా లేదు. అధికార పక్షం సతమతమవుతూ నూతన ప్రాజెక్టులు రాక, లోటు బడ్జెట్ తో సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకుపోలేకపోతుంది. పరిపాలన నియంత్రణ కోల్పోయింది. అదేవిధంగా బి ఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ కలహాలతో, అవినీతిలో కూరుకు పోయింది. బిజెపి ఇద్దరు కేంద్రమంత్రులున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించక, రాష్ట్రానికి కావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి కేంద్రం నుండి తీసుకురాలేక రాజకీయ కక్షలతో ముందుకు పోతున్న ఈ తరుణంలో బిజెపి రాష్ట్రంలో బలపడలేక, వర్గ పోరుతో ఐక్యతను సాధించలేక సతమతమవుతున్నది.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజలకు ఏకైక దిక్సూచిగా, ఒక వెలుగునిచ్చే దీపం వలే ప్రత్యామ్నాయ పార్టీగా టిఆర్ఎస్ ( డి) పనిచేసి ప్రజల మనల్ని పొంది అధికారంలోకి వచ్చి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగేండ్ల రేణుక, ప్రధాన కార్యదర్శి గైని లక్ష్మీబాయి, జిల్లా ఉపాధ్యక్షులు కుంజా రమాదేవి, కొమరం సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా హేమలత, అజ్మీర పార్వతి, మడివి జ్యోతి మౌనిక, జిల్లా కమిటీ సభ్యులు కారం రామమ్మ, రాధా, అన్నపూర్ణ, జ్యోతి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**- సిపిఐ(ఎంఎల్) కేంద్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్, టి ఎస్ డి ఎఫ్ నాయకులు ప్రొఫెసర్ వినాయక రెడ్డి**

భద్రాచలం నవంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు కరెంటు మంచినీటి సమస్యలు పరిష్కరించాలని, వలస "గొత్తి" కోయలు అన్న భావన తొలగించి షెడ్యూల్ ట్రైబల్ (ఎస్ టి) గా గుర్తించాలి, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఆదివాసి చట్టాలను ప్రకద్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ -తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచలో భారీ ర్యాలీ- సదస్సు నిర్వహించడం జరిగింది.సదస్సును ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు గుర్రం విజయ్ కుమార్, టీ ఎస్ డి ఎఫ్ కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఏఐకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న, తెలంగాణ జన సమితి నాయకులు బరగడి దేవదానం మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ఏజెన్సీ ఆదివాసి ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి కోయ జాతి ప్రజలను గొత్తి కోయలుగా పిలుస్తూ,వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా, వారి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివారం అయితే పక్కన పెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఏజెన్సీ ఆదివాసి షెడ్యూల్ చట్టాల ప్రకారం వారికి అన్ని హక్కులు వర్తిస్తాయని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం గుర్తించిన ఆదివాసి తెగలలో లేని పేరు "గొత్తి" అనే నిక్ నేమ్ పదాన్ని తగిలించి రాజ్యాంగంలో పేర్కొన్నట్లు షెడ్యూల్ ట్రైబల్ గా గుర్తించాలని, ఫారెస్ట్ వారి నుండి ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించాలని, 1/70, షెడ్యూల్ ఏరియా పంచాయతీరాజ్ చట్టం 1996 పెస, సుప్రీంకోర్టు సమత జడ్జిమెంట్ 1997, 2006 అటువై హక్కుల చట్టం, షెడ్యూల్ ఆదివాసి చట్టాలను అమలు చేయాలని, డిమాండ్ చేశారు.గోదావరి వరదముంపు బాధితులకు, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, రాష్ట్ర నాయకులు బోర్ర ఆనంద్, మోర రవి సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి డి పున్నం చందు, ఉపాధ్యక్షులు కుంజ వెంకటేశ్వర్లు, కారం భద్రయ్య, దండి కొమరయ్య, మడివి దేవయ్య, కొరస వెంకటేష్, సోమయ్య, భీమయ్య, దేవయ్య గంజి కోటమ్మ, పి ఓ డబ్ల్యు (స్త్రీసంఘటన)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంజ సోమక్క, తోలెం మమత, దోంగ్రి పూజిత, మండి శాంతి కుమారి, గొంది లక్ష్మి, కంగాల గౌతమి, తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చేందుకు విస్తృత ప్రచారం





**- యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో**
**- గిరిజన సంక్షేమ హాస్టల్ హెచ్ఎం మహాలక్ష్మి,**
**- బండారుగూడెం హెచ్ఎం సావిత్రి,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు నవంబర్ 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ నాగుల జ్యోతి మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ" లక్ష్య సాధనలో భద్రాద్రి జిల్లా ముందంజలో నిలవాలని, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్యవివాహాలు అడ్డుగా మారకూడదని పేర్కొంటూ, బాల్యవివాహాలు చేసేవారైనా, చేయించేవారైనా చట్టప్రకారం శిక్షార్హులే అని హెచ్చరించారు. బాలల సమస్యలు, అత్యవసర విషయాలు గమనించినప్పుడు వెంటనే 24 గంటలు పనిచేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు ఈ ప్రచారోద్యమంలో కీలకపాత్ర పోషించాలని ప్రత్యేకంగా సూచించారు. "మహిళలు ముందుకు వస్తే సమాజంలో ఏ మార్పునైనా సాధించవచ్చు" అని నాగుల జ్యోతి అన్నారు ఇక బాల్యవివాహాల నిర్మూలనపై జరిగిన మరొక ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో సింగరేణి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, హై స్కూల్ హెచ్.ఎం ఆర్. కళ్యాణి, హోలీ ఫ్యామిలీ హైస్కూల్ హెడ్మాస్టర్లు, నూతన సాయి నగర్ స్కూల్ హెచ్.ఎం సీతారత్నం, అంగన్వాడీ టీచర్ సీతామాలక్ష్మి టి.వీరభద్రం గిరిజన సంక్షేమ హాస్టల్ హెచ్ఎం మహాలక్ష్మి బండారు గూడెం హెచ్ఎం సావిత్రి మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రై సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు



బోనకల్:అక్టోబర్ 18 నిజం చెపుతాం పిల్లల హక్కులకు భంగం కలగకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. క్రై సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బోనకల్ లోని క్రై సంస్థ అభ్యాసన కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పరిచయం చేసుకుని వారి యొక్క భవిష్యత్తు లో ఏమి కావాలనుకుంటున్నారో వివరించారు. ఆ కలలను సాకారం చేసుకోవడం కోసం చేపట్టే పనులను వివరించారు. దీనితో పాటు వారిలో ఉన్న సందేహాలను వారు పొందుతున్న సౌకర్యాలను తెలియజేశారు.ఈ సందర్భంగా దామాల పుల్లయ్య మాట్లాడుతూ, చిత్రలేఖన పోటీలు పిల్లల్లో మానసిక, శారీరక, మనో వైజ్ఞానిక వికాసానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినపుడే పిల్లల యొక్క సంపూర్ణ వికాసం కలుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రై సంస్థ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా రోజు కార్యక్రమం లో పాల్గొని ధైర్యం గా మాట్లాడిన పిల్లలందరినీ ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో పిల్లలకు భాగస్వామ్యం కల్పిస్తూ పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తున్న క్రై సంస్థ ప్రతినిధులను అభినందిస్తూ పిల్లలకు అవసరమయ్యే కార్యక్రమాల ఏర్పాటులో తమ శాఖ పరిధిలో తప్పక సహాయం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా క్రై సంస్థ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా మండలంలో ఉన్న పది హైస్కూల్ లోని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రతి స్కూల్ నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు పిల్లలను సెలెక్ట్ చేశామని అలా సెలెక్ట్ అయిన పిల్లలందరితో మండల స్థాయిలో ఒక ఇంటరాక్షన్ ప్రోగ్రాం ను నిర్వహించదలచి ఈ ప్రోగ్రాం లో పిల్లలందరికీ బహుమతులు ప్రధానం చేశామని తెలిపారు. బాలల హక్కుల కొరకు తమ సంస్థ తరుపున చేస్తున్న కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు, టీచర్లు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీని మరోసారి ప్రశంసించిన శశిథరూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ మరోసారి ప్రశంసించారు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి తనను ఆహ్వానించారని, ఆ కార్యక్రమంలో ప్రధాని మోదీ భారత్ నిర్మాణాత్మక అభివృద్ధి గురించి ప్రసంగించారని ఆయన అన్నారు. మోదీ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ ఆయన సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఆయన మరోసారి ప్రధానికి కితాబునిచ్చారు. "తాను ఎప్పుడూ ఎన్నికల మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని" మోదీ తన ప్రసంగం సందర్భంగా పేర్కొన్నారని తెలిపారు. ప్రజల సమస్యల విషయంలో ఆయన ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని కితాబిచ్చారు. దేశంలో విద్యపై వలసవాదం ప్రభావం ఏ విధంగా ఉందనే విషయం గురించి మోదీ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు.

## చెరుకూరి నాగార్జునపై మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు..

**- అనుమోలు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన టౌన్ సిఐ రమేష్..**
**- నాగార్జునపై క్రైమ్ నెంబర్ 224/25 అండర్ సెక్షన్ 329(3)259(%ఎ)351(2)దీచీూ% యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు.**




మధిర అక్టోబర్ 18 నిజం చెపుతాం మధిర నియోజకవర్గ కేంద్రంలో సంచలనం కలిగించిన భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసు విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. మధిర మున్సిపాలిటీకి చెందిన రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర - విజయవాడ రోడ్ లోని 221 సర్వే నెంబర్లు 254.8 చదరపు గజాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, నా స్థలం వద్దకు నేను సెప్టెంబర్ 10వ తారీఖున వెళ్లి అక్కడ నా స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలు పీకిస్తుంటే అక్కడికి పట్టణానికి చెందిన చెరుకూరి నాగార్జున అనే వ్యక్తి వచ్చి నా స్థలంలో నువ్వెవరివి మొక్కలు పెరగటానికి అని నన్ను బెదిరించి..ఇది నా స్థలం దీంట్లోకి వస్తే నీ సంగతి చూస్తా..? నీ అంతు తేలుస్తా..? నీకు దిక్కున్న కాడ చెప్పుకో అని నన్ను బెదిరించాడని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమోలు భాస్కరరావు ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రమేష్ విచారణ చేపట్టి అతనిపై క్రైమ్ నెంబర్ 224/5 అండర్ సెక్షన్ 329(3)259(%ఎ)351(2) దీూచీ% యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కేస్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా అనుమోలు భాస్కరరావుకి పోలీసులు ఇచ్చినట్లు మీడియాకు తెలియజేశారు. ఇప్పుడు మధిరలో ఈ కేసు విషయం చర్చనీయంగా మారింది. ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే అట్టివారిపై ఈ విధంగానే చర్యలు ఉంటాయనేది పోలీసుల కేసు నమోదు చేయడంతో తేటతెల్లమైంది. ఈ భూ వివాదం మధిరలో గత రెండు సంవత్సరాల నుంచి నలుగుతున్న పరిష్కారం కాలేదు. అనేకమంది మధ్యవర్తిత్వం చేసినప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా నేను తప్పు చేయనిది ఎవరికి లొంగను భయపడను ఎవరికీ డబ్బులు ఇవ్వను అని ధైర్యంగా పోరాడి చట్టపరంగా అన్యాయానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయించిన భాస్కరరావు గురించి మధిర పట్టణ ప్రజలు చెప్పుకుంటున్న వైనం..

## మంత్రి చొరవతో శరవేగంగా రహదారి నిర్మాణ పనులు

**- మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన ఇరు గ్రామల ప్రజలు.**




పాలేరు నేలకొండపల్లి, అమ్మగూడెం. నవంబర్ 18 ( నిజం చూపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశంతో శరవేగంగా రహదారి నిర్మాణ పనులు. రహదారి నిర్మాణం పూర్తి కానునడటం తో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్న ప్రజలు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెం గ్రామం నుంచి కోనాయిగూడెం వరకు 3.50 కోట్ల రూపాయల తో చేపట్టిన రహదారి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రహదారి నిర్మాణానికి ఇటీవలే రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన నాడే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గతంలో అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న రహదారి నేడు గ్రావెల్ తొలడం తో వాహనాలు సైతం వెళ్లేందుకు సిద్ధంగా రూపు దిద్దుకుంది. మరి కొద్ది రోజుల్లోనే రహదారిపై బీటీ వేసి పూర్తి స్థాయిలో వెళ్లేందుకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎంతో కాలంగా రహదారి సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణం పూర్తి కావస్తుండటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పురుషోత్తపట్నంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గుండాల ఎంపీటీసీ




భద్రాచలం,నవంబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణానికి చెందిన నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పురుషోత్తపట్నం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గద్దం మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఆధునాతన వైద్య సదుపాయాలతో భద్రాచలం పట్టణంలో నేతాజీ హాస్పిటల్‌ను స్థాపించినట్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో లాప్రోస్కోపిక్ సర్జరీలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు. లాప్రోస్కోపిక్ సర్జరీలు చేయించుకోవడం వలన తక్కువ నొప్పి, తక్కువ కోత, త్వరగా కోలుకోవడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ హాస్పిటల్‌లో 24 గంటలు ఆర్థోపెడిక్ మరియు లాప్రోస్కోపిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ శ్రీనివాసరావు గద్దం తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లంపాటి నర్సింహారెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు బూట్లు మరియు షూస్ పంపిణీ

పాలేరు, ఆరెకోడు. నవంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఆరెకోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల కు బూట్లు, మరియు షూస్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, కాంగ్రెస్ నాయకులు రమేష్ గునిగంటి, గ్రామ సెక్రటరీ, స్కూల్ ప్రిన్సిపాల్, స్కూల్ టీచర్స్, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, మారెమ్మ తల్లి గుడి డైరెక్టర్ కుసుమ రాజ, సీనియర్ నాయకులు చిలివేరు కృష్ణ, గునిగంటి గాంధీ, ఉప్పుగండ్ల సీతయ్య, స్కూల్ చైర్మన్ అరేంపుల నాగమణి, అరేంపుల సునీత, గ్రామ దీపిక అరేంపుల శ్రీలత, అంగన్వాడీ టీచర్ శ్రీలత, అరేంపుల వీరభద్రం, సీనియర్ నాయకులు సూదగాని దాసయ్య, అరేంపుల శ్రీను, అరేంపుల వీరభద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.



# ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి. రామారావు.







పాలేరు, ముదిగొండ. నవంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు మంగళవారం జరుగుతున్న ఆరోగ్య మహిళ పథకం యందు ఉన్న మహిళలకు కార్యక్రమం గురించి వివరించి అందులో భాగంగా మహిళ్లలకు వివిధ రకాల క్యాన్సిర్ స్క్రీనింగ్ పరీక్ష్యలు, మరియు అనారోగ్యాంగా ఉన్న వారిని 102 ద్వారా జిల్లా హాస్పిటల్ కి రెఫెర్ చేశారు.

సాన్స్ ప్రోగ్రాం అంటే 5సం. లోపు పిల్లల్లో నిమోనియా కేసులను తగ్గించడం, మరణాలను నీవరించడం, మరియు సమయనకి చికిత్స అందిచడం,ఈ ప్రోగ్రాం 28-2-2026 వరకు చేయాల్సిఉంటుంది అన్నారు. యాంటీ మైక్రోబియల్ ఔశాదాల (యాంటీ బయోటిక్స్ యాంటీవైరాల్స్ మరియు యాంటీ పంగల్స్ వంటివి ) వాడడం వలన ఇన్ఫెక్షన్స్ చికిత్స చేయడం మరింత కష్టతరం అవుతుంది. యాంటిబయోటిక్ వళ్ల దీర్ఘ కాలీక అనారోగ్యలు, అధిక ఆరోగ్య సంరక్షణ ఖర్చులు మరియు మరణ ప్రమాదం పెరుగుతుంది అని తెలిపారుటోభాకో ఫ్రీ యూత్ క్యాంపున్. పొగాకు మరియు సంబంధిత పదార్ధాల ప్రమాదం పై యువతకు అవగహన కల్పించాలి అన్నారు.నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు ప్రతి సంవత్సరము నవంబర్ 15 నుండి 21 వరుకు జరుగుతాయి ఇందులో తల్లీ మరియు శిశువు సంరక్షణ పై ఎక్కువ ద్రుష్టి పెట్టాలని అన్నారు.ముదిగొండ గ్రామం లో ఉన్న ప్రవేట్ ల్యాబ్ లను సందర్చించి ప్రతి ల్యాబ్ లకు రిజిస్ట్రేషన్ తప్పనసరీ అని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ని సన్మానం చేయడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమం లో వైద్యాధికారి అరుణాదేవి,
ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు,వా
సి యచ్ ఓ మధుసూదాణరావు,
సూపర్ వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్స్ కుమారి, శారదా,
ఫార్మసిస్ట్ సత్యవతి, పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

### -ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్.





పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్ )మంగళవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ పరంజ్యోతి అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల ప్రభావం అధికమైందని దానిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాలు చర్యలు చేపడుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు నిషాముక్త భారత్ అభియాన్ చేపడుతున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యం పాడై ఆర్థికంగా, విద్యాపరంగా నష్టపోయి సమాజంలో హీనస్థితికి చేరుకుంటారని అది సమాజానికి క్యాన్సర్ వంటిదని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహనతో మెలగాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 18001252523 కు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉ ంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

### - మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం నవంబర్ 18 ( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో తాము క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్‌కు దూరంగా నిలిచి మత్తు పదార్థాల రహిత జీవనశైలిను అనుసరిస్తామని ప్రతిజ్ఞ వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల్లో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు జాగృతి కల్పించడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, నిల్వ లేదా అక్రమ రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సుదర్శన్ సూపరింటెండెంట్, మోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సిసిఐలో పాత పద్ధతి లోనే పత్తి కొనుగోలు చేయాలి

### -మాడ్గుల మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్...



మాడ్గుల నవంబర్ 18( నిజం న్యూస్): అతివృష్టితో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్రప్రభుత్వం ఆదుకోవాలని మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులు లక్షల రూపాయల పెట్టుబడులతో సాగుచేసిన పంటలు దెబ్బతిని ఆందోళనలో ఉన్న రైతాంగాన్ని చేతికొచ్చిన కొద్దిపాటి పత్తిని విక్రయించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్( సీసీఐ) ద్వారా ఎకరాకు 7 క్వింటాళ్ళ పత్తి మాత్రమే కొనుగోలు చేయడంలో,సీసీఐ రైతులను ఉద్దేశపూర్వకంగా కష్టాల పాలు చేయడం న్యాయమా అని ఆయన అన్నారు.అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పత్తి, తదితర పంటల కొనుగోళ్ళను ప్రోత్సహించే క్రమంలో వచ్చే అవరోధాలను అధిగమించటానికి వ్యవసాయ శాఖ,అనుబంధ సంస్థలు చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో ,ప్రైవేటు పత్తి కొనుగోలు దారులు ఆడిందే ఆటగా రైతులకు శఠగోపం పెడతారని కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తేమశాతంతో నిమిత్తం లేకుండ పాత పద్ధతిలోనే సిసిఐ లో పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకో వాలని అయన చెప్పారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ యేడు కపాస్ కిసాన్ యపు ను అమలులోకి తెచ్చి సామాన్య, నిరక్ష రాస్యులైన రైతాంగాన్ని మరింత గందరగోళంలోకి నెట్టిందని ఆయన అన్నారు. ఈ యాప్ ను వినియోగించడానికి రైతుల వద్ద స్మార్ట్ ఫోన్ లు లేకపోగా చాలమంది రైతులు ఈ యాప్ గురించి తెలియక తమ పత్తి పంటను ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకే విక్రయించుకుంటున్నారని, తక్షణమే రైతులు అకాల వర్షాలతో కష్ట నష్టాలకోర్చి పండించిన పంటను షరతులు లేకుండా పాత పద్ధతిలోనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# 20 లక్షల వ్యయంతో పలు సిసి రోడ్లు శంకుస్థాపన





### - ప్రజల విశ్వాసం గెలుస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : బూర్గంపాడు: నవంబర్ 18 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని పలు గ్రామాలకు మరింత అభివృద్ధి చేకూర్చేందుకు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన గౌతమీపురం కాలనీ, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామాలలో ఏర్పాటైన సీసీ రోడ్లను ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రజలు మాట్లాడుతూ %-% మా ప్రాంత సమస్యలకు పరిష్కారం చూపడంలో, అభివృద్ధి పనులు వేగవంతం చేయడంలో పాయం వెంకటేశ్వర్లు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ప్రజల మధ్యే ఉంటూ గ్రామాల అభివృద్ధిని రెట్టింపు చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు ఏర్పడటంతో గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, సాధారణ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానున్నాయి. స్థానికులు దీనిపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో జమల రెడ్డి, పి ఆర్ డి ఈ వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ చారి, ప్రభుత్వాధికారులు, మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

### - కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
### - సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
### - మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్
### - డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
### - పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 18( నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారుమంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు.దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశంసీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారుమంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్ మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.యువతకు ఉపాధి %-% జిల్లాకు అభివృద్ధి వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...

### - అధికార పార్టీ అండదండలతో ఇసుక దందా..
### - అక్రమ ఇసుక రవాణాపై అధికారుల మౌనమేళా..?
### - ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా
### - అధికార పార్టీ స్థానిక నాయకుడు పేరుతో ఇసుక దందా...
### - ఇసుక మాఫియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ప్రజాప్రతినిధి భర్త.!




తిరుమలాయపాలెం నవంబర్ 18 నిజం చెపుతాం న్యూస్,,మండల పరిధిలోని కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకుని ఇసుక మాఫియా రెచ్చిపోతుంది.రాత్రి పగలు తేడా లేకుండా పకృతి సంపదను దోచుకుంటున్నారు.తిరుమలాయపాలెం మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇసుక రవాణా నిషేధం విధించిన సంగతి తెలిసిందే,అయినా కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుకను అక్రమంగా తరలిస్తూ..లక్షల రూపాయలు దండుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొందరు కాంగ్రెస్ నాయకులే ఇసుక వ్యాపారులుగా మారి, గత ప్రజా ప్రతినిధులు అని చెప్పి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇసుక దందాలో పోలీసులు సైతం మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉంది. కాకరవాయి,ముజాహితీపురం పాలేరు వాగు నుండి వందల ట్రిప్పుల అక్రమ రవాణా చేస్తున్నారు. పోలీసులకు నేరుగా పత్రిక విలేకరులే ఫోన్ ద్వారా సమాచారం అందించిన వారు అలస్యంగా స్పందించారు.అప్పటికే ఇసుక దందా వ్యాపారులకు పోలీసులు వస్తున్నారని సమాచారం అనడతో పరారయ్యారు. గుట్టుగా ఉండాల్సిన సమాచారం ఇసుక వ్యాపారులకు అందడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.ఇసుక వ్యాపారులు ట్రాక్టర్లను మైనర్ బాలురులకు డ్రైవింగ్ ఇవ్వడంతో..ప్రమాదాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక ముఠాకు ముజాయితీపురం గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి భర్త ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంలో పోలీసులను సైతం అనుమానించాల్సిన అవసరం తప్పనిసరి అయింది. కొందరు పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారు ఇసుక వ్యాపారులతో జత కలిసి వారికి ముందుగానే సమాచారం అందిస్తున్నట్లు మండల పరిధిలోని కొందరు పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని, అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని స్థానిక ప్రజల కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పర్యావరణ పరిరక్షణకు చేతులు కలుపుదాం: శేర్లింగంపల్లి కాన్స్టెన్సీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్






షేర్ లింగంపల్లి మాదాపూర్ డివిజన్ నవంబర్ 18 మంగళవారం( నిజం చెపుతాం న్యూస్) టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తమ్మిడికుంట చెరువు మాదాపూర్ వద్ద మానవ శ్రేణి కార్యక్రమం నిర్వహించారు హైదరాబాద్ లోని చెరువుల పునరుద్ధరణ పర్యావరణ పరిరక్షణకు నిరంతర కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాజిద్, ఏఐపిసి మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్, మహమ్మద్ మోయిజ్, కొండాపూర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ జలీల్ ఆర్ఆర్ డిస్టిక్ జనరల్ సెక్రటరీ షేక్ ఖాజా పాషా, 104 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ బి.గోపాల్ నాయక్, మరియు నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సియం సహాయ నిధి పేదలకు వరం..



**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి..**

మాడ్గుల నవంబర్ 18( నిజం చెపుతాం):ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడానికి కొండంత అండగా ఉంటుందని టీపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎరుకలి ముచ్చయ్య కు సీఎం సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 4లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును బాధిత కుటుంబానికి. ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నే పాక మిద్దె రాములు,కోదండ వెంకట రెడ్డి,ముత్యపు రెడ్డి, బాలయ్య గుప్త,మసన విష్ణు, అన్నేపాక బజారు,బావుండ్లపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించే దిశగా వేముల నర్వ మదర్స్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

కేశంపేట నవంబర్ 18 (నిజం చెపుతాం)కేశంపేట మండలం లోని వేముల నర్వ గ్రామంలో మదర్స్ స్కూల్ నందు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది,విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు,విద్యార్థులు సైన్స్ ఫెయిర్ పటాలను రంగురంగుల కలర్స్ తో చిత్రీకరించజం జరిగింది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సాధించాలని అన్నారు, విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్య నిర్మూలనకు కృషి చేద్దాం

**- మండల అభివృద్ధి అధికారి జి విజయ లక్ష్మి...**

మాడ్గుల, నవంబర్ 18(నిజం చెపుతాం ): మాదక ద్రవ్య నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి జి. విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు మండల కేంద్రం ములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక సాధికారత మంత్రిత్వ శాఖ సౌజన్యంతో పాఠశాలలు కళాశాలలో "నశా ముక్త్ భారత్ కుశాల్ భారత్ " మత్తు పదార్థాల నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టి మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటము, మాదక ద్రవ్యాల రహిత సమాజము కొరకు, విద్యార్థులు యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చేయవలసిన పనులు, మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండడానికి వివిధ అంశాలపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏక్తా మే శక్తి" ఉద్యమం యొక్క చారిత్రాత్మక ప్రారంభం.

శేరిలింగంపల్లి, నవంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి కమ్యూనిటీ కనెక్ట్ 2025 అపర్ణ సరోవర్ జెనిత్‌లో ప్రారంభం జరిగింది. 400 కంటే ఎక్కువ మంది కమ్యూనిటీ సహకారంతో సెరిలింగంపల్లి ఒక మైలురాయిని చూసింది నివాసితులు మరియు నిర్వహణ కమిటీ సభ్యులు 70 గేటెడ్ కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు తొలిసారిగా శేరిలింగంపల్లి కమ్యూనిటీ కోసం అపర్ణ సరోవర్ జెనిత్‌లో కలిసి వచ్చారు కనెక్ట్ ప్రోగ్రామ్ 2025. ప్రబిన్ బర్ధన్, వినీతా సింగ్, అనే ఐదుగురు స్నేహితులు ఈ చొరవను రూపొందించారు. స్నిగ్ధా ద్వివేది, మాణిక్ దత్తా, మరియు రాహుల్ అపారమైన అవసరాన్ని గ్రహించారు మరియు రెసిడెన్షియల్ సొసైటీల మధ్య సమన్వయం,సహకారం మరియు జ్ఞానాన్ని పంచుకునే అవకాశం తరచుగా ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రబిన్ బర్ధన్ (ప్రెసిడెంట్, అపర్ణ సైబర్ కమ్యూన్) ద్వారా హోస్ట్ చేయబడింది. వినీతా సింగ్, స్నిగ్ధా ద్వివేది, మాణిక్ దత్తా మరియు రాహుల్ ప్రోగ్రాంకి మద్దతు ఇచ్చారు సామూహిక సమస్య-పరిష్కారం, అత్యుత్తమ మార్పిడి కోసం ఒక ఉమ్మడి వేదికను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది అభ్యాసాలు మరియు సంఘాల మధ్య సాంస్కృతిక మరియు క్రీడా సహకారాలు. ప్రముఖులు మరియు విశిష్ట అతిథులు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎన్. రాంచందర్ రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు.






# పంచాయతీ ఎన్నికల విషయం లో ప్రభుత్వ నిర్ణయాన్ని.. తీవ్రం గా వ్యతిరేకిస్తున్నాం: రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు

సోమాజిగూడ, నవంబర్ 18(నిజం చెప్తాం): రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్లో గ్రామ పంచాయతి ఎన్నికలకు వెళ్లాలని ప్రకటించిన నిర్ణయాన్ని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు అన్నారు. బీసీ వర్గాల న్యాయ పరమైన హక్కైన 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయకుండా ఎకలు జరపడం, బీసీ ప్రజలను మరోసారి మోసం చేసిన చర్యగా మేము స్పష్టంగా ప్రకటిస్తున్నాము. బీసీ లను రాజకీయంగా ఎదగ కుండ నిరోధించే కుట్రగా మేము ఈ నిర్ణయాన్ని భావిస్తున్నాము. శీతాకాల సమావేశాల ముందు కీలక డిమాండ్, డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల దృష్ట్యా, ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీల నాయకులతో కలిసి ప్రధానమంత్రితో భేటీకి అపాయింట్మెంట్ తక్షణమే పొందాలని, ఆ భేటీలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తీసుకువచ్చి 9వ షెడ్యూల్ లొ చేర్పించే ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వనిదే, ఇది కేవలం రాజకీయ హామీ కాదు ఇది బీసీ వర్గాల రాజ్యాంగబద్ధ హక్కును రక్షించే పరీక్ష. ఒకవేళ ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వకపోతే లేదా కేంద్ర ప్రభుత్వం సహకరించకపోతే: బీసీ రిజర్వేషన్ల అడ్డంకులకు బీజేపీ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా బంద్కు పిలుపునివ్వాలి. కేంద్రం దిగి వచ్చే వరకు భారీ స్థాయిలో ప్రజా పోరాటం నిర్వహించాల్సిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాము. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ఈ విషయాన్ని ప్రస్తావించి తమ ఇండి కూటమి సభ్యులతో పార్లమెంట్ సమావేశాలు స్తంభింప చేయాలని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, పై చర్యలను వెంటనే అమలు చేయాలి, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ వర్గాల ప్రయోజనాల పట్ల అంకితభావం లేని పార్టీగా ప్రజల ముందు నిలుస్తుందని. ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్స్ కొరకు చేపట్టిన అన్ని చర్యలు, కార్యక్రమాలు, బీసీ ప్రజలను మభ్య పెట్టే రాజకీయ నాటకంగా, ఒక బూటకపు చర్యగా ప్రజలు భావించే ప్రమాదం ఉందని కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నించారు.

# బర్డ్ వాచర్ జర్నల్ పుస్తక ఆవిష్కరణ

**- ప్రముఖ ఆర్నిథాలజిస్ట్ ఆశిష్ పిట్టి.**



సోమాజిగూడ, నవంబర్ 18(నిజం చెప్తాం): భాగ్యనగరం ప్రకృతిలో పక్షుల సంపద ఎనలేనిదని, పక్షుల ప్రేమికులు లక్షల సంఖ్యలో ఉన్నారని ప్రముఖ ఆర్నిథాలజిస్ట్, ఇండియన్ బర్డ్స్ జర్నల్ సీనియర్ ఎడిటర్ ఆశిష్ పిట్టి తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కళ పత్రిక, జయహో పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎ.మంగ రచన రేఖా చిత్రాలతో రూపొందించిన బర్డ్ వాచర్ జర్నల్ పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన హైదరాబాద్ ఆర్నిథాలజిస్ట్ ఆశిష్ పిట్టి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రి, చిత్రకారిణి, ఫోటోగ్రాఫర్ అయిన వి. ఎ. మంగను అభినందించి సత్కరించారు. హైదరాబాద్ లో వారాంతంలో బర్డ్ వాచింగ్ కోసం ఎంతో మంది ఆసక్తిగా చెరువులు, పార్కులు, అడవులు సందర్శిస్తున్నారని, వారిలో ఎక్కువ శాతం యువతరం ఉండటం సంతోషదాయకం స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ఇటీవల కాలంలో భాగ్యనగరంలో బర్డ్ వాచింగ్ అభిరుచి ఉధ్రుతంగా పెరిగిందన్నారు. సభాధ్యక్షత వహించిన కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ సరళమైన తెలుగు భాషలో అందరికి అర్ధమయ్యే రీతిలో చక్కటి బొమ్మలతో హైదరాబాద్ లోని అందమైన అరుదైన పక్షుల విశేషాలతో పుస్తకం ఆసక్తికరంగా రచయిత్రి మంగ తీసుకొచ్చారని అభినందించారు. ప్రకృతికి పక్షులు మరింత అందాన్ని జోడిస్తాయని, ప్రపంచవ్యాప్తంగా బర్డ్ వాచర్స్ సొసైటీలు విస్తృత సేవలు అందిస్తున్నారని వివరించారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడే పక్షుల్లో పిచ్చుకలు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రచయిత్రి డాక్టర్ వి. ఎ. మంగ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తరువాత సరదాగా తీసిన ఫోటోగ్రఫీకి చిక్కిన తేనె పిట్ట తనలో పక్షులపై విపరీతమైన ఆసక్తిని పెంచి అభిరుచిగా మార్చినట్లు తెలిపారు. ఐదేళ్లు హైదరాబాద్ లోని కొండలు గుట్టలు చెరువులు అన్నీ తిరిగి వేలాది పక్షుల ఫోటోలను కెమెరాలో బంధించి నాలుగు పుస్తకాలు ప్రచురించినట్లు తెలిపారు. ప్రకృతిలో అందమైన పక్షులను తిలకించడం మనసుకు ఎంతో అలౌకిక ఆనందం ఇస్తుందని ఆమె వివరించారు. సినీ దర్శకుడు శివ నాగేశ్వరరావు, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య పుస్తకాన్ని సమీక్షిస్తూ పక్షులతో తమకున్న అనుబంధాన్ని అనుభవాలను వివరించారు. జయహో పబ్లికేషన్స్ పి.వై.బాబు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. ఎ. మంగ రచించిన బర్డ్స్ వాచర్ జర్నల్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆర్నిథాలజిస్ట్ ఆశిష్ పిట్టి, డా. మహ్మద్ రఫీ, డాక్టర్ జె. చెన్నయ్య, శివ నాగేశ్వరరావు

# కొమిరిశెట్టి ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు డబల్ డోర్ బీరువా,సౌండ్ సిస్టం.

**-కొమిరిశెట్టి సాయి బాబా.**

శేరిలింగంపల్లి, నవంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు అనగా 18/11/2025 న కూకట్ పల్లి నియోజకవర్గం శక్తి నగర్ (భారత్ నగర్) లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్టాఫ్ రూమ్ లో ఉపాధ్యాయ సిబ్బందికి బీరువా మరియు పాఠశాలకు సౌండ్ సిస్టం అవసరం ఉందని పాఠశాల సిబ్బంది కొమిరిశెట్టి సాయిబాబా ని అడగడం జరిగింది. వెంటనే సాయిబాబా స్పందించి కొమిరిశెట్టి ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు డబల్ డోర్ బీరువా మరియు అహుజా సౌండ్ సిస్టం ను కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పాఠశాల సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ఠాకూర్ ప్రదీప్ సింగ్, ఎస్, లక్ష్మిరత్నాకరమణి, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.





# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.

శేరిలింగంపల్లి, నవంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం, గౌలిదోడి లో రూ. 40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదోడి లో గల హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుండి జయభేరి సహస్ర వరకు రూ. 40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష , ఏ ఈ రషీద్,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ ,ప్రసాద్, కిషన్,కృష్ణ, శ్రీశైలం,శ్రీను,డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# చెరువుల పునరుద్దరణ కి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, హైడ్రా కీ మద్దతు గా మానవ హారం..

శేరిలింగంపల్లి, నవంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో తమ్మిడి కుంట వద్ద విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ , టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , నాయకులు వంశీ,




గోకినేపల్లి రమేష్, ప్రవీణ్ , రత్నచారి, సంజయ్, నందు, కిశోర్, రాజేష్, రాము, గురువులు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు అభివృద్ధే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం





**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం,**
**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,**
**- కాంగ్రెస్ పాలనలో రైతుకు పెద్దపీట,**
**- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ బూర్గంపాడు నవంబర్ 18 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సింగిల్‌విండో, ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రాల్లో ధాన్యం అమ్మకాలు చేస్తే మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందజేస్తామని తెలిపారు. ధాన్యంలో తరుగు పేరుతో ఎలాంటి కోతలు ఉండకుండా చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తేమ శాతం ఉండేలా ధాన్యం సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులతో ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఎంపీడీవో జమలరెడ్డి, తాసిల్దార్ కేఆర్‌కేవి ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలి. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

**- డ్రగ్స్ నిర్మూల కొరకు కృషి చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( నిజం చెపుతాం)నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం కృషి చేద్దామని అన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు. ఈ అలవాటు వ్యసనంగా మరి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారంఇచ్చిన



వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు స్కూల్స్, కాలేజీలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ, డ్రగ్ రహిత జిల్లా కొరకు అందరు పాటుపడాలని కోరారు.మాదకద్రవ్యాల నివారణలో పోలీసు%-%ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సిఐ శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, నరేష్, సురేష్, పురుషోత్తం, సునీత, పోలీస్ సిబ్బంది, డిపిఓ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్




**- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 18 నిజం చెపుతాంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో మంగళవారం రోజు నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించిగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్,సబ్ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించలని మా ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో లో ర్యాంకులు సాధించారని ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు ఇంకా ఎక్కువ విషయాలు తెలుసుకోనీ ఇంకా ఎక్కువగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని దీనికి గాను మా నియోజకవర్గం లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి జిల్లా విద్యా అధికారులకు ముఖ్యంగా మా ప్రాంత ఎంఈఓ లు ఉపాధ్యాయులకు మా ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరఫున విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో వారితోపాటు ఖేడ్ మండలకు సంబంధించిన మండల విద్యాదికరూలు మరియు ఉపాధ్యాలు, విద్యార్థులు,ముక్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# మక్తల్ లో సివిల్ కోర్ట్ భవనా న్ని త్వరితగతిన ప్రారంభించండి.

**- హై కోర్టు జడ్జికి పేట బార్ అసోసియేషన్ వినతి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( నిజం చెపుతాం)మక్తల్ లో పునరుద్దరించబడిన సివిల్ జడ్జి కోర్ట్ భవన ప్రారంభో త్సవానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో హై కోర్టు పోర్ట్ పోలియో జడ్జి జే.అనీల్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ ,బార్ అసిసియేషన్ అద్యక్షుడు దామోదర్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మక్తల్ పట్టణానికి చెందిన న్యాయవాదులు



మల్లికార్జున్, నారాయణ,కుర్మన్న గౌడ్ ,దత్తాత్రేయ, ఆనంద్, సురేందర్, రామమోహన్, మోహన్ యాదవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అలవాటుకు దూరంగా ఉండాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18 ( నిజం చెపుతాం)మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వము మహిళలు పిల్లలు వికలాంగులు మరియు సీనియర్ పౌరుల విభాగము ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ 2025 నవంబర్ 18 మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అలవాటు పడినచో శరీరంలో ఊపిరితిత్తులు గుండె మరి ఇతర భాగాలు ఆరోగ్యం పాడవుతుందని. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నారాయణపేట పేట్ రూరల్ ఎస్సై రాముడు మాట్లాడుతూ మాదకద్రవ్యమైనటువంటి పొగాకు సిగరెటు ఆల్కహాలు గంజాయి జర్దా వాడినచో విద్యార్థుల యొక్క ఆరోగ్యము బాగా దెబ్బతింటుందని కాబట్టి అందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలు మత్తు



పదార్థాలకు అలవాటు పడినచో ఆ సమాజం తిరోగమనంలో ప్రయాణిస్తుందని అర్థం అలాంటి చోట సామాజిక మానసిక శారీరిక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ నర్సింలు నరసింహ నిర్మల శిరీష శశిరేఖ ప్రతాప్ మాణిక్యప్ప మధుసూదన్ రావు మరియు విద్యార్థులందరూ ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెపుతాం నవంబర్ 18 నిజం సాగర్ మండలంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజ్ లో మంగళవారం రోజున ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా నిజాంసాగర్ ఎంపీడీవో తందుల శివకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ చేసి ఈ సందర్భంగా గ్రామ జిపి అధికారి జ్యోతి మేడం గారు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ వేసి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు ఎంపీడీవో సార్ అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన ప్రకారమే మార్కింగ్ వేసిన ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయిన వారికి చెప్పారు మరియు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి కరోబార్ నందు ఇందిరమ్మ కమిటీ



సభ్యులు రమేష్ గౌడ్ కిరణ్ గైని లక్ష్మణ్ గైని కృష్ణ మంగళూరు ఉపసర్పంచ్ మాజీ దత్తు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విజయవంతంగా 20వ జాతీయ కరాటే పోటీలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 18 నిజం చెపుతాంబాలల దినోత్సవం సందర్భంగాజివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 16న హైద్రాబాద్ ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 20వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ %-% 2025 అతి భారీ విజయంతో ముగిసింది. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి 850 మంది కరాటే విద్యార్థులు,కోచ్‌లు,అథ్లెట్లు పాల్గొని పోటీలను అద్యంతం ఉత్కంఠభరితంగా మార్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా అధ్యక్షతగా డా. సౌమ్యా మిశ్రా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ “ఇలాంటి జాతీయ స్థాయి కరాటే పోటీలు కేవలం క్రీడాకారుల ప్రతిభను మాత్రమే కాకుండా బాలికలు,మహిళల్లో ఆత్మవిశ్వాసం,ధైర్యం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తాయి అన్నారు.ఈరోజు సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారు. వారికి శారీరక శక్తి మాత్రమే కాదు, మానసిక బలం కూడా సమానంగా అవసరం.స్వీయ రక్షణ ఒక నైపుణ్యం మాత్రమే కాదుఅది ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తన జీవితంలో కలిగి ఉండాల్సిన హుక్కు కవచం. జివిఆర్ కరాటే అకాడమీ ఇలాంటి శక్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు.అమ్మాయిలు ధైర్యంగా ముందుకు రావాలిఅని పేర్కొన్నారు.వెటరన్ వెపన్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా లక్ష్మణ్ రావునే విజేతగా నిలిచి తన అనుభవం, నైపుణ్యాన్ని మరొకసారి రుజువు చేశారు.హాజరైన అతిథులు, తల్లిదండ్రులు,కోచ్‌లు జివిఆర్ కరాటే అకాడమీ నిర్వహణను అభినందించారు.యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం,శారీరక దృఢత్వం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మరింతగా జరగాలని కోరారు.



# బాలలందరూ వారి హక్కులను కాపాడుకోవాలి

ఇచ్చోడ నవంబర్ 18,ఆ(నిజం చెపుతాం): చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల క్యాంపెన్లో భాగంగా ఈరోజు బోథ్ మండలం పొచ్చేరా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ పై మరియు బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహాల వలన కలిగే అన్ని రకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఒకవేళ మన చుట్టుపక్కల బాల్య వివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి అందించాలని చెప్పడం జరిగింది.అదేవిధంగా బాలలందరూ వారికి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు వినియోగించుకుంటూ హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే నెంబర్ కి కాల్ చేసి సమస్యను



చెప్పాలని వివరించి బాలహక్కులపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఈడబ్ల్యూ జిల్లా ఆర్థిక నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాలలందరూ చక్కగా విద్యను అభ్యసించి వారి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ కోఆర్డినేటర్ నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఆహార పంపిణీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డా" ఎన్ ఆర్ తిమోతి



నేరడిగొండ నవంబర్ 18(నిజం న్యూస్, రిపోర్టర్ ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలి తీర్చే కేంద్రంగా వారంలో ఒకరోజు ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఆకలితో బాధపడుతున్న వారికి ఉచిత భోజనం అందించడం పేద పిల్లలకు ఒక వరంగా ఉంటుందని సంస్థ చైర్మన్ డా" ఎన్ ఆర్ తిమోతి రమణ తెలిపారు. ఆకలితో అలమటించే వారు ఎక్కడైనా ఉంటే ఈ యొక్క చేయూత ఫౌండేషన్ గృహములో వసతి కల్పిస్తామని తెలిపారు. చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇతర మండలంలో కూడా త్వరలోనే ఆహార పంపిణీ చేసే కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో డాక్టర్ అమృత్ తదితరులు ఉన్నారు.

# రైతులు ఎవరు అధైర్యపడవద్దు రైతులకు కేటీఆర్ భరోసా

**- ఇలాంటి ప్రభుత్వాలను ఎన్నడూ చూడలేదు సార్**
**- ఇలాంటి గోసలు ఏ రైతుకు రావద్దు**
**- రామన్నకు తమ బాధలు చెప్పుకున్న పత్తి రైతులు**





నేరడిగొండ నవంబర్ 18(నిజం న్యూస్, రిపోర్టర్ ): అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా నేరడిగొండ మండలానికి ఈరోజు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు రావడంతో ముందుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద కేటీఆర్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరడిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, సోయాబీన్,పత్తి, రైతులతో కలిసి ధైర్యం చెప్పారు.పత్తి తేమ శాతం 12% కాదు 20% ఉన్న రైతుల వద్ద సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వాలకు రాబోయే ఎలక్షన్లలో రైతులు తగిన బుద్ధి చెప్తారని ప్రతి గింజ కొనేంతవరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉట్నూర్ ఐటిడిఎ ఇంచార్జి పీఓ యువరాజ్ మర్మట్ ని కలిసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ /బోథ్, నవంబర్ 18 (నిజం న్యూస్, రిపోర్టర్): నేడు ఉట్నూర్ ఐటిడిఎ ఇంచార్జి పీఓ యువరాజ్ మర్మట్ ని ఈ రోజు వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా బోథ్ మండలంలోని రఘునాథ్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠాలశాలలో ఉపాధ్యాయులను నియమించాలని మరియు బోథ్ మండలం కేంద్రంలో ఐటిడిఏ నుండి 108 అంబులెన్స్ ను అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. అదే విధంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో వాటర్ హీటర్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**- సమస్యలు విని పరిష్కారనికి ఆదేశించిన చైర్ పర్సన్**

తలమడుగు నవంబర్ 18( నిజం చెపుతాం ప్రతినిధి ) : విద్యుత్ సమస్యల పరిష్కరించడంలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకురావాలని ఫోరం చైర్‌పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు మంగళవారం తలమడుగు మండల కేంద్రం లో గల సబ్ స్టేషన్ లో తలమడుగు తాంసీ భీంపూర్ మండలలకు సంబందించిన విద్యుత్ సమస్యలు పరిష్కారం కొరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్ పర్సన్స్ ఎరుకల నారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ నిరంతరం పని చెయ్యడం జరుగుతుంది అన్నారు ఈ సమావేశం లో వ్యవసాయనికి సంబందించిన సమస్యలు లూస్ పోల్స్ తక్కువ ఎత్తులో గల ట్రాన్స్ఫార్మర్స్ వైర్ షిఫ్టింగ్ కు సంబందించిన సమస్యలు రావడం జరిగింది అన్ని వాటి పరిష్కారనికి అధికారులను ఆదేశించడం జరిగింది అని తెలిపారు విద్యుత్ సరఫరా లో ఎలాంటి సేవ లోపం ఉన్న ఫిర్యాదును వ్రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్ పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా మెయిల్ ద్వారా గాని వ్యక్తిగతంగా గాని ఫోరమ్ ఆఫీసుకు పంపలని లేదా కస్టమర్ కేర్ నెంబర్ 1912ను కాల్ చెయ్యాలని తెలిపారు ఈ కార్యక్రమం లో టెక్నికల్ మెంబర్ సలంద్ర రామకృష్ణ ఫైనాన్స్ మెంబెర్ లకావత్ కిషన్ జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఈదన్న ఏఈ దేవల్ల శ్రీనివాస్ లైనమేన్స్ అధికారులు వినియోగదారులు అర్జీదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాలు, బాలల హక్కుల పై అవగాహనా కార్యక్రమము




నేరడిగొండ నవంబర్ 18(నిజం న్యూస్, రిపోర్టర్ )ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ %డ%, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ నేరడిగొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతు బాల్యవివాహం మరియు రక్షణ హక్కు అను అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్యవివాహాలు వలన కలిగే నష్టాల గురించి పిల్లలకు తెలియచేయడం జరిగినది. ఎంఈఓ భూమారెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఉన్నత చదువులపై ద్రుష్టి పెట్టాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ రవికాంత్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్1098, పై అవగాహన కల్పించడం జరిగింది.పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగిన ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం తెలియజేయాల్సిందిగా తెలిపారు. మరియు బాల్యవివాహాలు చేసినచో లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపినారు. మరియు విద్యార్థులకు బాలల హక్కులు తెలియజేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పని భారం తగ్గించాలి



తలమడుగు నవంబర్ 18( నిజం చెపుతాం ప్రతినిధి ) : మండలాల్లో పని చేస్తున్న మండల సమాచార సమన్వయకర్తల యొక్క పని భారం తగ్గించాలని సమన్వయకర్తల సంఘము నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ ను కోరారు మంగళవారం మండల సమాచార సమన్వయకర్తల కమిటి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు సమన్వయకర్తల పని భారం ఎక్కువ అవుతుందని అలాగే సీసీఓ పోస్టులను భర్తీ చెయ్యాలని సమన్వయకర్తలకు రావాల్సిన టీఏ డిఏ త్వరగా చెల్లించేలా కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రామెల్లి ప్రకాష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కోశాధికారి కేశవ్ పార్థసారథి మంజూల మిథున్ కుమార్ కృష్ణవేణి ప్రభావతి జగదీష్ వైద్యనాథ్ ప్రియాంక శ్రవంతి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమం.



**- ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, నవంబర్ 17/నిజం చెపుతాం న్యూస్: శ్రీహూహూహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నేరేడుచర్ల పట్టణం లోది...19/11/2025 బుధవారం మండల పూజ కార్యక్రమాలు.ఉదయం6 గంటల కుహూహూప్రారంభం.నేరేడుచర్ల పట్టణంలోని పాత రామాలయం దగ్గర నుంచిహూలిశాల తో విగ్రహ ఊరేగింపుహూహూఅయ్యప్ప స్వామి ఆలయమునకు తీసుకురావడం జరుగుతుంది.అనంతరం అయ్యప్ప స్వామి మండల పూజ ప్రత్యేక అభిషేకాలు, హోమం కార్యక్రమాలు అనంతరం మహా అన్నదానహూహూకార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 12 గంటలకుహూనిర్వహించబడును సాయంత్రం 5 గంటలకు అయ్యప్ప స్వామి ఆలయం నుంచి నేరేడుచర్లహూహూపట్టణ సెంటర్ వరకు అయ్యప్ప స్వామి రథంతో ఊరేగింపు కార్యక్రమాలు జరగబోతున్నాయని తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో మండలం పట్టణం లోని అయ్యప్ప స్వాములు, మహిళలు,భక్తులందరూ కుటుంబ సభ్యులతో మండల పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ వారు తెలియపరుస్తున్నారు.హూహూఅయ్యప్ప స్వాములు గురు స్వామి, చిన్నపల్లి శ్రీనివాస్, ఐల శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, మన్నెం దుర్గారావు, ౼రవసురేష్,మంగళగిరికిషోర్,దొంతిరెడ్డివెంకటరమణారెడ్డితిరుపతి రావు, మచ్చ శ్రీనివాస్, చీరలదిన్నె మహేష్, మంగళగిరి సాయి,ఉప్పల లక్ష్మారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, పొనుగోటి శ్రీనివాసరావు,హూలిపారు.

# సీపీఐ వార్షికోత్సవాల వాల్ రైటింగ్ రాయిస్తున్న సీపీఐ నాయకులు.

**- బిజేపీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి**
**- సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు**




నేరేడుచర్ల, నవంబర్ 18/నిజం చెపుతాం న్యూస్: కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీసభ్యులు దూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. సీపీఐ 100వ వార్షికోత్సవ సభలను విజయవతం చేయాలని కోరుతూ మంగళవారం నేరేడుచర్లలో వాల్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపీ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిందని ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు, రైతుల ఆదాయం రెట్టింపు, ధరల తగ్గింపు, రెండు కోట్ల ఉద్యోగాలు, రూ. 50కి పెట్రోల్, డీజిల్ ఇస్తామని అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించిందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్, బండి శ్రీనివాస్, హాజరత్ ఉన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం




హుజూర్ నగర్ నవంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్నగర్ ప్రిన్సిపాల్ శ్రీ జి శ్రీను అధ్యక్షతన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వక్తగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టరు బండి మోహన్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ మరియు ఆల్కహాలకు విద్యార్థి దశలో బానిసలు అయితే జీవితం నాశనం అవుతుందని విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి మంచి పౌరులుగా రాణించాలని తెలియజేస్తూ డ్రగ్స్, గంజాయి ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలు తమ పరిసరాలలో గుర్తించినట్లయితే 100 కి గాని లేదా 1930 కి గాని తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు అదేవిధంగా విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో తమ వంతు పాత్ర పోషిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించినారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి మరియు కళాశాల సీనియర్ అధ్యాపకులు బ్రహ్మచారి శ్రీనివాస్ రెడ్డి నరసింహారావు నాగుల్ మీరా రమణారెడ్డి సూరారెడ్డి శోభారాణి ఉపేంద్ర హరుణ్ జ్యోతి మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# నషా ముక్త భారత్ అభియస్ కార్యక్రమం.



నేరేడుచర్ల, నవంబర్ 18/నిజం చెపుతాం న్యూస్ తేది: 18.11.2025 అనగా మంగళవారం నాడు "నషా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం నందు గల గురుకుల పాఠశాల నందు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ "నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి , గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగరాజు కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, టీచర్లు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

# బాలకృష్ణ 111వ చిత్రంలో హీరోయిన్ గా లేడీ సూపర్‌స్టార్...

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం '%చీదీఖ%111' నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మంగళవారం నయనతార పుట్టినరోజును పురస్కరించుకుని ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని తన ఎక్స్ ఖాతాలో.. "క్వీన్ నయనతార గారికి %చీదీఖ%111 ప్రపంచంలోకి స్వాగతం. మా కథలో ఆమె శక్తి, గాంభీర్యం ఉన్నందుకు గౌరవంగా భావిస్తున్నాం. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మిమ్మల్ని త్వరలో సెట్‌లో కలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేశారు. నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ కూడా నయనతారకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది.'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది ఒక చారిత్రక ఇతివృత్తంతో రూపొందుతుండగా, బాలకృష్ణను మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో చూపించనున్నట్లు

# ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలి

**- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు**

హుజూర్ నగర్ నవంబర్ 18 నిజం చెపుతాం న్యూస్ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కార్తీక మాస వనబోజన కార్యక్రమం స్తానిక కల్వకొలను రామనాధం తోటలో జరిగింది. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి పెద్దలకు చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి లక్ష్మి నరసింహారావు ట్రెజరర్ తొడుపునూరు శేఖర్ మాజీఅధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు ముఖ్యులు కుక్కడపు రామ్మోహన్ రావు ,



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు , జిల్లా అదనపు కార్యదర్శి అశోక్ కుమార్, బచ్చు రామారావు , అయ్యప్ప, పాపారావు, కొండలు, చిల్లంచర్ల ఆనంద్ , ఆ వో పా అధ్యక్షులు వంగవీటి సతీష్, పెనుగొండ శ్రీనివాస్, గుండా రమేష్ , నందయ్య , గెల్లి రవి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తా శ్రీనివాస్, భాస్కర్, శేఖర్, దయాకర్, చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి లక్ష్మణరావు

కోదాడ రూరల్, నవంబర్ 18 ( నిజం చెపుతాం) రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కనుగోల కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని గిట్టుబాటు ధర పొందాలని రెడ్ల కుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మణరావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మణరావు, ఏపిఎం రణపొంగు వెంకన్న పాల్గొని మహిళ సంఘాల నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు పండించిన ధాన్యం గ్రేడింగ్ చేసి తీసుకువచ్చి మంచి ధరను పొందాలని తెలిపారు ధాన్యం తూకాలైన మూడు రోజులకే రైతుల ఖాతాలో డబ్బులు జమయితాయని ఎలాంటి ఇబ్బందులకు తావు లేదని తెలిపారు గ్రామాలలో ఉన్న దళారుల మోసపు మాటల నమ్మీ దాన్యం అమ్మి నష్టపోవద్దని తెలిపారు నేరుగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి మంచి గిట్టుబాటు ధర



పొందాలని ఐకెపి కేంద్రాలలో ఎలాంటి మోసాలు ఉండవని తెలిపారు గ్రామ పరిధిలో ఉన్న రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ధరకు ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రణపంగు వెంకన్న, సి సి బానోతు చిన్ని, ఈవోఏ ,పి సువర్ణ (ల్యాబ్ ఆపరేటర్) మార్కెట్ కమిటీ సభ్యులు నాగమణి, విజయరాణి, సౌజన్య, మౌనిక, రైతులు మల్లెల నిరంజన్ రావు ,కర్ణయ్య, ప్రసాదరావు, రామారావు, సత్యనారాయణ,మల్లయ్య, చిత్తలూరి పిచ్చయ్య, రవి అంబరీష్,పొందూరు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్-మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో...నవంబర్ 18 నిజం చెపుతాం న్యూస్.. ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన వారు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతీ అర్జీను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ



చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కె. గంగవరం హైస్కూల్‌లో నశా ముక్త భారత్ కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 18..నిజం చెపుతాం న్యూస్... కె.గంగవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం నశా ముక్త భారత్ అవగాహనా కార్యక్రమం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామర్రు సబ్ ఇన్స్పెక్టర్ జానీ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీ%- %విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....మత్తు పదార్థాలకు బానిస కావడం ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబం అన్నింటికీ ప్రమాదకరమని పేర్కొన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి ఆచూకీ తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపబడిందని ఎస్సై పేర్కొన్నారు.మండలంలో కేసులు తక్కువగానే ఉన్నప్పటికీ అందరూ




మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థుల చేత నశా ముక్త ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పితాని శ్రీనివాస్, ఏడుకొండలు,లల్లి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి వారి ఆలయంలో వైభవంగా కన్నెస్వాముల పడిపూజా మహోత్సవం

బిక్కవోలు నవంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్)
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం చెరువువీధిలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి జరిగిన పడిపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాలను మొదటిసారిగా ధరించిన స్వాములతో.కన్నెస్వాముల పడిపూజా నిర్వహించడం ఇక్కడ సంప్రదాయమని తెలిపారు. అరటి దోప్పలతో ఘనంగా అలంకరించిన స్వామివారి గుడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా మార్చింది.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న స్వాములను అయ్యప్ప భక్తసమాజం తరఫున ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులను దంపతుల సమేతంగా కమిటీ వారు సత్కరించింది.స్వామివారి ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం భక్తులు భజన,కీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని నిండావేశారు.చివరిగా కన్నెస్వాములు వెలిగించిన పవిత్ర కర్పూరం(పడి) స్వాములందరూ కొండ ఎక్కే వరకు భక్తిభావంతో పడితొక్కారు.కార్యక్రమానికి విచ్చేసిన స్వాములు,భక్తులందరికీ ఆలయ కమిటీ తరఫున అల్పాహారం వడ్డించబడింది.ఆధ్యాత్మిక చైతన్యంతో, భక్తి రసమయంగా సాగిన ఈ కార్యక్రమం ప్రాంతమంతటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# కోటి సంతకాల నిరసన కార్యక్రమం

యు.కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) నవంబర్ 18 %వీ%యు.కొత్తపల్లి మండలం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా కోటి సంతకాల కార్యక్రమం వాకతిప్ప గ్రామంలో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వర్ధనీడి సుజాత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జ్ గీత అధ్యక్షతన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల్లో పెద్ద ఎత్తున మంచి స్పందన వచ్చిందన్నారు. ముఖ్యంగా మహిళలలో చైతన్యం తెచ్చి ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం విరమించేదే లేదని భీష్మ కంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జ్యోతుల వాణి ఆలపు సుధారాణి రసంశెట్టి భవాని నాగమణి రాని




జిగటాల లక్ష్మీకాంతం పత్తిన రాణి లావణ్య మండల పార్టీ అధ్యక్షులు ఆనాల సుదర్శన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రావు చిన్నారావు జ్యోతుల బాబులు వడ్డీనీడు శ్రీనివాస్ గోపి హరిబాబు మేకసాని చిన్నబ్బాయి పొడపాటి రాజేష్, కొల్లు గోవిందు తదితర పార్టీ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ నెల 21న కాకినాడ సాగర తీరాన 50వ మహా కుంభాభిషేకం

కాకినాడ, నవంబర్ 18 (నిజం ప్రతినిధి): ఈ నెల 21వ తేదీన కాకినాడ సాగర తీరాన లోకకల్యాణార్థ నిమిత్తం శ్రీశ్రీశ్రీ మంగళాంబిక సమేత శ్రీ ఆది కుంభేశ్వర స్వామి వారి ఆలయం వద్ద 50వ మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు భారత యజ్ఞ పీఠం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కుంభాభిషేకంనకు సంబంధించి కరపత్రికను మంగళవారం సాగర తీరాన ఉన్న ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యజ్ఞ కమిటీ సభ్యులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం పకృతి ప్రమాదాలు నుంచి దేశానికి ఉపశమనం కలిగించే నిమిత్తం ఈ మహా కుంభాభిషేకంను ఈ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 21 ఉదయం గోపూజతో ప్రారంభమై కోటి 8 లక్ష శివలింగాలకు మహా కుంభాభిషేకం అలాగే పాదరసలింగానికి మహా కుంభాభిషేకం నిర్వహించి సాయంత్రం నాలుగు గంటలకు 101 కన్నెలచే అభిషేక ద్రవ్యాలతో సాగరంలో నిమజ్జనం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించే కుంభాభిషేక కార్యక్రమానికి భక్తులు అందరూ హాజరవ్వాలని కమిటీ సభ్యులు కోరారు. ఆలయ అభివృద్ధి నిమిత్తం శాశ్వ శాశ్వత కోటీ ఎనిమిది లక్షల శివలింగంలు ఏర్పాటు నిమిత్తం



10 లక్షలు రూపాయలు నగదును ఇవ్వనున్నట్లు కమిటీ సభ్యుడు తోట పుండరీకాక్షులు (బాబి) ప్రకటించారు. అలాగే ఈ ఆలయం ఎంతో విశిష్టత కలిగి ఉందని ఈ ఆలయ అభివృద్ధికి విరాళాలు ఇవ్వాలని భక్తులను కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్ల సదుపాయాలను కల్పిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిట్నీడి శ్రీనివాస్ బోగిరెడ్డి తాతారావు, గంగిరెడ్డి అరుణ, బూర్ల సత్యనారాయణమ్మ (మాత), నామన ప్రసన్న, సలాది శ్రీనివాసరావు, ఆరుముగం నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత,గిరిజన,మైనార్టీలపై జరిగే దాడులను ఖండించండి

**- జనగణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ సిపిఐ ధర్నా**

కాకినాడ,నవంబర్,18 (నిజం ప్రతినిధి):దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరం కోసం నవంబర్ 18వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా కాకినాడ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.ఈ ధర్నాకు సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నుండి గత 11 సంవత్సరాల కాలంలో దళిత,గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని, అణిచివేత, అంటరానితనం, కులమత వివక్ష హింస పెట్రేగిపోతున్నాయని, ఆర్.ఎస్.ఎస్ సంఘపరివార్ కనిసన్నాల్లో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన మానవహక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాత్ర వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం




చేశారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు (ఎస్సీ) వారిపై జరిగిన నేరాలకు 57, 789 కేసులు, షెడ్యూల్ తెగల (ఎస్టీ) వారిపై జరిగిన నేరాలకు 12960 కేసులు నమోదయ్యాయని, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్ల సత్యనారాయణ, పప్పు ఆదినారాయణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని, కె.వి.రామయ్య, ఎన్ అనిల్ కుమార్, బాలకృష్ణ, ఏసు పాదం, అర్జున్ రావు, మడగల రమణ, సూరిబాబు, బర్ల లక్ష్మీనారాయణ,నమ్మి సత్యనారాయణ,అడపా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని ఘనంగా యూనిటీ మార్చ్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 18..నిజం చెపుతాం న్యూస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలు వేదికగా యూనిటీ మార్చ్ నిర్వహించారు.తొలుత మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో పటేల్ చిత్రపటానికి కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ,హాసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తదితర ప్రముఖులు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై,వందేమాతరం అంటూ విద్యార్థులు ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయి పటేల్ దేశభక్తి భారతీయులందరికీ నిరంతరం స్ఫూర్తిదాయకమన్నారు.అనకాపల్లి బీజేపీ ఇన్చార్జి కర్రి చిట్టిబాబు మాట్లాడుతూ... ప్రధాని మోదీ ఆదేశాల మేరకు దేశ సమైక్యతను చాటి చెప్పుతూ పట్టణంలో యూనిటీ మార్చ్ నిర్వహించినట్లు



పేర్కొన్నారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ...పటేల్ ఆశయ సాధనకు విద్యార్థులకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె.వి.ఆర్. ఆర్. రాజు, మోడరన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్,వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్,అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్,రామచంద్రపురం రూరల్ టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దిగుమర్తి వీరబాబు, కొట్టువాడ హరిబాబు, అడబాల సత్యనారాయణ, సలాది శేఖర్, గాడాల కళ్యాణ్,,రాఘవేంద్రరావు, ఆకేటి శ్రీకృష్ణ, బుల్లబ్బులు, శ్రీరామ్ మణికంఠ,మోడరన్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు రోజుల లాభాలకు బ్రేక్... నష్టాల్లోకి జారిన మార్కెట్లు

వరుసగా ఆరు రోజుల పాటు లాభాల్లో దూసుకెళ్లిన దేశీయ స్టాక్ మార్కెట్లకు మంగళవారం బ్రేక్ పడింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 277.93 పాయింట్లు నష్టపోయి 84,673.02 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 103.40 పాయింట్లు కోల్పోయి 25,910.05 వద్ద ముగిసింది.ఉదయం సెషన్ ఫ్లాట్‌గా ప్రారంభమైనప్పటికీ, కొద్దిసేపటికే అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మార్కెట్లు నెగెటివ్ జోన్‌లోకి జారుకున్నాయి. ఇటీవల మార్కెట్లు పుంజుకోవడంతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారని, దీనికి బలహీన అంతర్జాతీయ సంకేతాలు తోడయ్యాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను డిసెంబర్‌లో తగ్గిస్తుందన్న అంచనాలు తగ్గడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఐటీ, మెటల్, రియల్టీ షేర్లు నష్టపోయాయి. అయితే, ప్రైవేట్ బ్యాంకులు కొంతమేర మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి.

# దత్తాయపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్-రైతుల వినతి



తుర్కపల్లి, నవంబర్ 18(నిజం చెపుతాం) : మండలంలో గల దత్తాయపల్లి గ్రామంలోని జాలు భాయ్ కట్ట వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీవ్రంగా ఓవర్‌లోడ్ అవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ రైతులు కలిసి తుర్కపల్లి మండల ఏఈకి, సబ్ ఇంజనీర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ%% ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం సరిపోక పంటల సాగుకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతోందని, దీంతో వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని లేదా సామర్థ్యాన్ని పెంచాలని కోరారు.

# ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ -2 పోస్టులో మెరిసిన సంగ్య తండా అమ్మాయి.



తుర్కపల్లి, నవంబర్ 18(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం సంగ్య తండాకు చెందిన దిరావత్ సర్వన్ నాయక్ కుమార్తె దిరావత్ మమత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎం.హెచ్.ఎస్.ఆర్.బి మెడికల్ బోర్డు విడుదల చేసిన మెడికల్ డిపార్ట్మెంట్ గ్రేడ్ 2 పోస్టుల ఫలితాల్లో అద్భుత ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.గిరిజన వర్గానికి చెందిన ఈ ప్రతిభావంతురాలు సాధించిన విజయంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో పెరిగినప్పటికీ మమత చిన్నప్పటి నుంచి చదువులపై అపారమైన ఆసక్తి ప్రదర్శించింది.

# సిపిఐ బస్సు జాతను విజయవంతం చేయాలి

మోటకొండూరు: నవంబర్18(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ100 వసంతాల బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మందిని తరలించుటకై సిపిఐ పార్టీ నాయకత్వంలో రాష్ట్రస్థాయిలో మూడు బస్సు జాతా కార్యక్రమాలను సిపిఐ పార్టీ ప్రారంభించింది ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 19 తేదీన నారాయణపురం చౌటుప్పల్ మండలాల మీదుగా నవంబర్ 21 తేదీన వలిగొండ,గుండాల, ఆత్మకూరు, మోటకొండూరు మండలానికి ఈనెల 21న 5గంటల సమయంలో అంబేద్కర్ చౌరస్తా రెడ్డి గట్టి శేషయ్య నగర్ లో జరిగే బహిరంగ సభ ఉంటుందని ఈ సందర్భంగా బస్సు యాత్ర రూట్ కరపత్రాలను విడుదల చేస్తూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యములు అన్నారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకత్వంలో 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించిన పార్టీ వందేళ్లు పూర్తి చేసుకొని భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారి పాలన విముక్తిలో రాజులేని పోరాటాలు ఉద్యమాలు నడిపి సిపిఐ పార్టీ అని ఆనాడు అనేకమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులపై కుట్ర కేసులు పెట్టి జైలులో నిర్బంధించినటువంటి పరిస్థితులలో కార్మిక కర్షక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి ఆనాటి వెట్టి చాకిరి విముక్తి కొరకు దోపిడీ లేని వ్యవస్థ కొరకు రాజిలేని పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు భూమికోసం భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కొరకై నిజాం నిరక్ష రాజు పై తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలు అర్పించిన 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారు 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షల నల్లధనం ఇస్తానని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు చేస్తానని ప్రజాకర్షక విధానాలతో అధికారులకు వచ్చిన బిజెపి ఇప్పటివరకు దేశంలో ప్రజల మధ్యన మతవిద్వేషాలు రెచ్చగొడుతూ... ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులను టెలికాం గనులను చివరికి రక్షణ రంగ పరిశ్రమలను ప్రైవేటు బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించినటువంటి పరిస్థితి చూస్తున్నాము దేశంలో కమ్యూనిస్టులు ఐక్యత ద్వారా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ద్వారా సిపిఐ నిరంతర కృషి చేస్తూ దేశంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టాలని అన్నారు ఈ సందర్భంగా వచ్చే బస్సు జాతాలో పార్టీ నాయకులు ప్రజలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేశా బోల శ్రీనివాసు మండల నాయకులు జీవిలికలపల్లి గణేష్ జిలకపల్లి పాండు బీరకాయల నరసింహ పల్లె శ్రీనివాసు గొట్టిపాముల సునీల్ కుమార్ బీరకాయ నరసింహ వస్పరి శ్రీకాంత్ సిద్దుల కుమారస్వామి గడ్డం జహంగీర్ రేగు యాదయ్య జిలకపల్లి శ్రీకాంత్ జిలకపల్లి వెంకటేష్ గండమల మహేశ్ జిలకపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం





చౌటుప్పల్,నవంబర్18 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.9వ రోజైన మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ బంగారుగడ్డ కాలనీకి కొరిమి మంజుల-సురేష్ దంపతులు,వారి కుమారుడు రంజిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కూతురు రమ్యతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుఫ్రూతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందారపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులుగా డాక్టర్ లేక హెూమియో ఆసుపత్రికి - రోగులకు తీవ్ర ఇబ్బందులు..

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 18,(నిజం చెపుతాం) :- యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ హెూమియో వైద్యశాల నెల రోజులకు పైగా డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రి సేవలు నిలిచిపోయాయి. దీని వలన చికిత్స కోసం వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారుసుమారు నెల రోజులుగా డాక్టర్లు విధులకు హాజరు కావడం లేదు. ఆసుపత్రి సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారుడాక్టర్ లేకపోవడం వలన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. పేద మరియు మధ్య తరగతి ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అందుబాటులో ఉన్న ఈ ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటారు. డాక్టర్ లేకపోవడం వలన వారు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి, భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ హెూమియో వైద్యశాలకు తక్షణమే డాక్టర్‌ను నియమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రోగులు మరియు స్థానిక ప్రజలు కోరుతున్నారు..




# చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పోలిశెట్టి అనిల్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:నవంబర్ 18(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 16వ వార్డుకు చెందిన బీడీ కార్మికురాలు బొద్దుల రాజేశ్వరి ది చేనేత కుటుంబం చేతివృత్తులు ఉపాధి లేకపోవడం ఇటీవల కుటుంబ యజమాని మృతి చెందారు.దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు కనీసం నిత్య అవసరమగు సరుకులు కూడా తెచ్చుకోలేని పూట గడవని పరిస్థితి. ప్రభుత్వం గానీ ఎవరు ఆదుకోవడానికి ముందుకు రాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్,మాజీ జిల్లా గ్రంథాలయ సభ్యులు పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ బాధిత కుటుంబం పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం భర్త బొద్దుల సుధాకర్ చేనేత కార్మికుడు "మొగ్గం" నేత గత రెండు నెలల క్రిందట గుండె పోటుతో ఆకస్మికంగా చనిపోవడంతో ఆర్థికం ఇబ్బంది ఏర్పడింది. కొడుకు కూలి నిమిత్తం బయట దేశంలో పని కూలి పనులకు వెళ్ళాడు. ఇంట్లో వంటరిగా ఉంటుంది. తన ఆర్థిక పరిస్థితి బాగాలేదు తినడానికి తిండికి ఇబ్బంది ఉంది అన్ని తెలియజేయడం తో వారి కుటుంబానికి పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూపాయలు ఆర్థికంగా సాయం చేసి ఒక నెలకు సరుకులకు సరిపడే విధంగా సాయం చేయడం జరిగింది. భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమం వస్తుపుల అభినేయ, బాలు,గోపి,రమేష్, సతీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.భవన నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన వసతిగృహ భవనాన్ని జనవరి 26వ తేదీ లోపు ప్రారంభానికి సిద్ధమయ్యేలా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సంబంధిత గుత్తేదారుకు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మధుమేహ దృష్టి ఉచిత శిబిరాలు





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో, ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న మధుమేహ దృష్టి ఉచిత శిబిరాలను సందర్శించి రెటినోపతి స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధుమేహ రోగులకు రెటినోపతి స్క్రీనింగ్ కార్యకలాపాల పురోగతిని సమీక్షించి, కంటి చూపు రక్షణలో ఈ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. మిషన్ మధుమేహ దృష్టి స్క్రీనింగ్‌ను వేగవంతంగా నిర్వహించి, ప్రతి అర్హుడికి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో మధుమేహం ఉన్న రోగులు అందరినీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్న శిబిరానికి తీసుకువచ్చే బాధ్యత ఆశ వర్కర్ల పై ఉందని ఆదేశించారు. అందర్నీ శిబిరానికి తీసుకువచ్చి స్క్రీనింగ్ నిర్వహించినప్పుడే కార్యక్రమం లక్ష్యాన్ని సాధించగలమని కలెక్టర్ సూచించారు.స్క్రీనింగ్ కోసం వచ్చే రోగులను ఎక్కువ సేపు వేచి ఉండనీయకుండా త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేసి వారికి నివేదిక ఇచ్చి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం విద్యుత్ శాఖ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోసం 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డరు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం ఏఈగా విధుల్లో చేరిన హర్షవర్ధన్ రెడ్డి ఓ రైతు విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ మంజూరు చేసేందుకు 50,000 వేలు లంచం డిమాండ్ చేశారు. ఆ రైతు అంత ఇచ్చుకోలేను అని కోరగా చివరకు 40,000 వేలకు తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో ఆ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రైతు మహబూబ్ నగర్ ఏసిబి డిఎస్పి బాలకృష్ణ సారాధ్యంలో అధికారులు డబ్బులు ఇచ్చి పంపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ ఈ కి రైతు 20,000 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు.

# పాఠశాలల్లో వంటలకు సిలిండర్లు ఉపయోగించాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, ఇంటర్నెట్, ప్రహరీ గోడ, కిచెన్ గార్డెన్ వంటి మౌలిక వసతులు లేని పాఠశాలల వివరాలు తప్పులు లేకుండా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం సాయంత్రం ఐడి ఓ సి సమావేశ మందిరంలో మండల విద్యా అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు, ఎస్.ఓ లు, విద్యా శాఖ ఏ . ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మధ్యాహ్న భోజనం అందించే అన్ని ప్రభుత్వ పాఠశాలలు తప్పనిసరిగా ఎల్.పి.జి సిలిండర్లు వాడాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి 10 లక్షల రూపాయలు వెంటనే డి. ఈ.ఓ కు నిన్ననే బదిలీ చేసినట్లు తెలిపారు.గత సమీక్ష సమావేశం సమీక్ష సందర్భంగా యూడైస్ ప్రకారం రాష్ట్రంలో వనపర్తి చాలా వెనకబడి ఉండిందని, యం. ఈ ఓ లు బాగా పనిచేయడం వల్ల ఇపుడు అపార్ నమోదు, డ్రాప్ బాక్స్ వంటి పారామిటర్లలో మంచి ప్రగతి సాధించిందని మెచ్చుకున్నారు.ప్రధానమంత్రి పోషణ్ స్కీమ్ ను జిల్లాలో వందశాతం అమలు చేసి పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చుకోవాలని సూచించారు.జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, జిల్లా జి.సి.డి.ఓ శుభలక్ష్మి, యం. ఈ.ఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు , ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు





**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)మంగళవారం శ్రీరంగాపురం పెబ్బేరు మండలాల్లో పర్యటించిన ఆయన పలు పిఏసి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.మొదటగా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పిఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం తాటిపాముల గ్రామంలో పిఏసి ఐకెపిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.కంబల్లాపురంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.నాగరాల ఒకటో సెంటర్లో పిఏసి ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.నాగరాల గ్రామంలో పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సరైన విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సంబంధిత మండల విద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు.అనంతరం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పి ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

# సిపిఐ సభను జయప్రదం చేయాలని ప్రచారం





**- జాతాను జయప్రదం చేయండి పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపు**

మహబూబాబాద్,18,నవంబర్,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నవంబర్ 20న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ సభను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన పోరాడింది సిపిఐ ఒకటే అన్నారు దేశంలో లక్షలాది ఎకరాలు భూ పోరాటం నిర్వహించి పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ అన్నారు దోపిడీ పెత్తందారి గడియలను బద్దలు కొట్టి ఉద్యమించిన పార్టీ సిపిఐ వందేళ్ల పండుగ సందర్భంగా నవంబర్ 20న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న జాతాను జయప్రదం చేసి వందలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొంటారని పెరుగు కుమార్ తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మేక వీరన్న చిలువేరు వికాస్ మంద శంకర్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నుండి యువతను కాపాడితేనే దేశం కాపాడినట్టు





**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం**
**- మాదకద్రవ్యాల రహిత భవిష్యత్తుకై సమాజం పటిష్ట సంకల్పం %-% వనపర్తిలో అవగాహన కార్యక్రమం**
**- డ్రగ్స్‌కు దూరంగా ఉండండి మీ కలలను రక్షించుకోండి! మీ ప్రతిభ దేశానికి అవసరం.**
**- యువతను రక్షించడం సామాజిక బాధ్యత ఎస్పీ**
**- వైద్య విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ**
**- కళాబృందం కళాకారులు ఆటపాటలతో అవగాహనా**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)వనపర్తి డ్రగ్స్ రహిత జిల్లా కావడం మా లక్ష్యం మాత్రమే కాదు మా ప్రమాణం. ప్రజలు, పోలీసులు, వైద్యులు, శిశు సంక్షేమ శాఖ కలిసి పనిచేస్తే అసాధ్యం అనేదే లేదని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. అన్నారు.బుధవారం రోజు భారత్ కార్యక్రమంలో భాగంగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు.అనంతరం వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీసు అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ జీవితాన్ని నిర్మించవచ్చు లేదా నాశనం చేయవచ్చు. మాదకద్రవ్యాలు మీ ధైర్యాన్ని, మీ ప్రతిభను, మీ కలలను నాశనం చేస్తాయి. ఒక్క క్షణం ఉత్సాహం కోసం తీసుకునే తప్పు నిర్ణయం మీ జీవితం మొత్తం పాడుచేయగలదు.మీరు మా దేశం యొక్క శక్తి%ౌ% మీకున్న సామర్థ్యం అపారం. మీ చుట్టూ ఎవరైనా మిమ్మల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినా ధైర్యంగా 'నో' చెప్పండి. డ్రగ్స్ అంటే ఫ్యాషన్ కాదు%ౌ% అది మాయ. అది విజయానికి వ్యతిరేకం.సరైన దారి, సత్సంగం, ఆరోగ్యకరమైన ఆలోచనలు, క్రమశిక్షణ ఇవే మీ స్నేహితులు కావాలని. ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి గ్రామం %ఽ% పట్టణం ఈ యుద్ధంలో ముందుండాలని మాదకద్రవ్యాలు ఒక వ్యక్తినే కాదు ఒక కుటుంబాన్ని, ఒక భవిష్యత్తును, ఒక సమాజాన్ని నాశనం చేస్తాయి. వాటిని నిర్మూలించడానికి చట్టం మాత్రమే కాదు%ౌ% అవగాహన, ప్రేరణ, మరియు యువతలో స్వీయ నియంత్రణ కీలకం."పోలీసు శాఖగా మా బాధ్యత చట్టం అమలు చేయడం మాత్రమే కాదు%ౌ% భవిష్యత్ తరాలను రక్షించడం కూడా. ప్రతి యువకుడు వ్యసనాల బానిస కాకుండా విజ్ఞాన దీపం కావాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి ప్రభుత్వ వైద్యకాల ప్రిన్సిపాల్,డా "మల్లికార్జున్, వనపర్తి జిల్లా సంక్షేమ అధికారి, డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఏ. హెచ్.టి.యు ఎస్సై, అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు,, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, కలెక్టర్ కార్యాలయం కళాబృందం సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం అవగాహను పీహెచ్సి లో ప్రతిజ్ఞ కార్యక్రమం



ూనర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 18(నిజం న్యూస్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో నాశ ముక్ట్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూనాశ ముక్ట్ భారత్ అభియాన్ అనేది డ్రగ్ ఫ్రీ ఇండియాను సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉన్నత విద్యాసంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కమ్యూనిటీలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యమని చెప్పారు.నవంబర్ 18న తెలంగాణ రాష్ట్రం కూడా మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యమై, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సోషల్ మీడియా, మీడియా వేదికల ద్వారా కూడా డ్రగ్స్ లేని తెలంగాణ సాధించాలన్నదే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె చెప్పారు.ప్రస్తుతం కొంతమంది యువత గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, చెర్రీస్ తదితర మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత దేశం%-%రాష్ట్రం కావాలంటే ప్రజల్లో అవగాహన విస్తృతంగా పెరగాలి, అందుకే ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్లు: డా. కల్పన, డా. సునీతనర్సింగ్ ఆఫీసర్లు: చిన్ని, హేమలత, సబితఫార్మసీ ఆఫీసర్: శ్రీనివాస చారిహెల్త్ సూపర్వైజర్: దేవికాహెల్త్ అసిస్టెంట్‌లు: గొడిశాల భాస్కర్, విజయ, వినోద, మోక్ష మేరీ, సునీత, సుజాత, రజిత, రమ్య, హరికిషన్ఆశా కార్యకర్తలు: సంధ్య, చిట్టి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్లు పూర్తి చేసుకోవాలి





**- ఎంపీడీవో వెంకటేశ్వర్లు**


తొర్రూరు నవంబర్ 18(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి ఇంకా 9 మంది లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ ఇండ్లు మంజూరు అయ్యి ఆర్థికంగా ఇబ్బందులతో పనులు ప్రారంభించుకొని లబ్ధిదారులు గ్రామైక్య సంఘాల ద్వారా రుణాలు పొంది నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హిమబిందు,పంచాయతీ కార్యదర్శి శ్రావణి,ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు గూడెల్లి సోమనర్సయ్య,,బూర్గు నరసయ్య, ఏనుగంటి సత్యనారాయణ, కిన్నెర పోతరాజు, యాసారపు సుమలత, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, మాజీ వార్డు సభ్యులు జూలూరు జగన్, మాచర్ల అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ద మహబూబ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ ఐకెపి వివోఏలు మమత, మాధవి, రాధిక మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత వనపర్తి కోసం పోలీసులు ప్రతిజ్ఞ



**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి -బాధ్యతప్రతీ ఒక్కరిది" ఎస్పీ**
**- డ్రగ్స్ రహిత వనపర్తి -పోలీసుల ప్రతిజ్ఞ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (నిజం చెపుతాం)బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో "నషా ముక్తా భారత్ అభియాన్" ఐదేళ్ల పూర్తి అయిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని డ్రగ్స్‌ను జీవితంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, ఇతరులను కూడా వాటి నుంచి తప్పించే బాధ్యత వహిస్తామని ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ యువతను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర విషం. పోలీస్ శాఖ కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, ప్రజల్లో అవగాహన పెంచడం కూడా మా కర్తవ్యం. వనపర్తి జిల్లా డ్రగ్స్ రహితంగా నిలవాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు రావాలి. పోలీసులు ముందుండి నడిపిస్తారు, సమాజం తోడుంటే మేము విజయాన్ని సాధిస్తాం" అని పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, యువత సైబర్ వారియర్గా పనిచేస్తున్నారు అని ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు డ్రగ్స్ ఫ్రీ 3జిల్లా కొరకు ప్రజలంతా పాటుపడాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్,వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# యాంటీ-డ్రగ్ సైనికుడిగా యువత వ్యవహరించాలి

**- మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞా కార్యక్రమం**

మహబూబాబాద్,18,నవంబర్ టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ఇండియన్ గవర్నమెంట్ మరియు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, "నషా ముఖ్త్ భారత్ అభియాన్" లో భాగంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ (బాయ్స్), మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, శ్రద్ధగా విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని డా. హట్‌కార్ బాలాజీ (పీజీటీ గణితశాస్త్రం) ఆధ్వర్యంలో, సిబ్బంది మరియు నంభూరి తిరుపతి రావు డీఎస్పీ, మహబూబాబాద్ తన అత్యంత ప్రేరణాత్మక ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు ప్రతి విద్యార్థి నష ముక్త భారత్ అభియాన్ గురించి తెలుసుకొని బాధ్యతగా నడుచుకోవాలి ప్రతి ఒక్కరూ డ్రగ్ ఫ్రీ ఇండియా కోసం అంబాసిడర్లుగా ముందుకు రావాలి,అని తెలిపారునిషేధిత పదార్థాలు ఒక వ్యక్తిని మాత్రమే కాదు, ఒక కుటుంబం, ఒక సమాజాన్ని నాశనం చేస్తాయని విద్యార్థులకు అవగాహన కలిగించారు మీ కలలపై దృష్టి పెట్టండి, సమాజంలోని ప్రతి వ్యక్తిని గౌరవించండి," అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారుమహేందర్ రెడ్డి , సర్కిల్ ఇన్స్పెక్టర్తన స్పష్టమైన, ఆవేదనతో నిండిన సందేశంలో ఈ సంవత్సరం నష ముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి యాంటీ-డ్రగ్ సైనికుడిగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే కారణాలు, ప్రభావాలు, నష్టాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు"మీ వయస్సు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక సమయయిదాన్ని చెడు అలవాట్లతో వృథా చేసుకోకండి," అని విద్యార్థులను జాగ్రత్తపరిచారు పోలీస్ శాఖ బృందం డా. హట్‌కార్ బాలాజీ , మోటివేషనల్ స్పీకర్ %ఽ% యాంటీ-డ్రగ్స్ నార్కోటిక్స్ సొల్జర్ శ్యామ్ ప్రసాద్, శ్రీ రవి,గోపీకృష్ణ, విష్ణు గణేష్ మరియు అన్ని బోధనా %ఽ% బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ అనుభవాలు, సూచనలు, మార్గదర్శకతలతో కార్యక్రమాన్ని మరింత అర్థవంతంగా మార్చారుఅతిథులు విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదకర దుష్ప్రభావాలు, వాటి నుండి దూరంగా ఉండాల్సిన అత్యవసరత, దేశ భవిష్యత్తును రక్షించాల్సిన యువత బాధ్యతలను హృదయపూర్వకంగా వివరించారు తరువాత విద్యార్థులు మరియు సిబ్బంది కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి, దేశవ్యాప్తంగా జరుగుతున్న చైతన్య కార్యక్రమానికి తమ బలమైన మద్దతును ప్రకటించారుఈ కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన మాత్రమే కాకుండస్వీయ నియంత్రణ, సమాజ బాధ్యత, దేశభక్తి, మరియు డ్రగ్-ఫ్రీ భవిష్యత్తు నిర్మాణం అనే విలువలను మరింతగా బలపరిచింది.



# మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరు నడుంబించాలి

**-ఎంపీడీవో వెంకటేశ్వర్లు.**

తొర్రూరు టౌన్ నవంబర్ 18(నిజం చెప్పుతాం)మాదకద్రవ్యాల నిర్మూలనకు గ్రామంలోని ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అమ్మపురం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అనగా ప్రధానంగా గుడుంబా, గంజాయి, డ్రగ్స్ లాంటి ప్రాణాంతక వ్యసనాల వాడకాలు పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాల్లోకి చేరువై నిరుపేద యువకులు వాటికి బానిసై కుటుంబాలు నాశనం చేసుకుంటున్నారని దీనికి ప్రభుత్వ అధికారులే కాకుండా గ్రామ ప్రజలు, యువత,మహిళలు ముందుండి వీటిపై సామూహిక పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో తెలిపారు. ఇలాంటి మాదకద్రవ్యాలను వినియోగించడంలో గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఎక్కువగా ఉండి తల్లిదండ్రుల కు బాధను కలిగిస్తూ కుటుంబాలకు దూరమవుతున్న సంఘటనలు ఎన్నో ఉన్న సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన కలిగి ఉండి వాటి నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌ



సింగ్ ఏఈ హిమబిందు,పంచాయతీ కార్యదర్శిలు నిశాంత్, శ్రావణి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు గూడెల్లి సోమనర్సయ్య,,బూర్గు నరసయ్య, ఏనుగంటి సత్యనారాయణ, కిన్నెర పోతరాజు, యాసారపు సుమలత, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, మాజీ వార్డు సభ్యులు జూలూరు జగన్, మాచర్ల అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ద మహబూబ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ ఐకెపి వివోఏలు మమత, మాధవి, రాధిక మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 19న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలి

**- ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపు**

**- మాదన్నపేట లో కరపత్రాల ఆవిష్కరణ**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 18(నిజం న్యూస్)శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న హైదరాబాదు లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎం సిపిఐ( యూ )నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు . ఎం సి పి ఐ ( యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు .ఈరోజు ధర్నా బహిరంగ సభ కరపత్రాలను నర్సంపేట మండలం లోని మాదన్నపేట గ్రామంలో నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు .అనంతరం రాజమౌళి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు పార్లమెంటు సభ్యులుగా కమ్యూనిస్టు నాయకునిగా పోరాడి సాధించిన మహత్తర పోరాట ఫలితం శ్రీరాంసాగర్ రెండవ దశ



కాలువని ఈ కాల్వకు ఆయన పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు . హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కామ్రేడ్ బి ఎన్ గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ,సూర్యాపేట కు బి ఎన్ గారి జిల్లాగా పెట్టాలన్నారు .వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవయోధులను సగర్వంగా గౌరవించడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం , జిల్లా కమిటీ సభ్యులు అనుమాల రమేష్ ,మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య , కొత్తకొండ నరసయ్య ,రైతు పోలబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి





**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 18 : యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే వేరువేరుగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# మూడు మండలాలకు ఇక ఇప్పటి నుండి మెరుగైన విద్యుత్ సౌకర్యం

ఎస్ ఈ,జయేందర్ రెడ్డి, ప్రకటన.

గార్ల, నవంబర్ 18, నిజం న్యూస్:- గార్ల, డోర్నకల్, కోతపేట, సెక్షన్ల మధ్య ఇంటర్‌లింకింగ్ లైన్‌ను నవంబర్ 18 మంగళవారం నాడు, విజయేందర్ రెడ్డి, ఎస్ ఈ, ఏ డి ఈ, విజయవంతంగా విద్యుత్ అధికారుల సిబ్బంది వినియోగదారుల సమక్షంలో చార్జ్ చేస్తూ ఇక ఇప్పటినుండి మెరుగైన విద్యుత్ సౌకర్యం వినియోగదారులకు ఉంటుందని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉ ంటాయని విజయేందర్ రెడ్డి తెలిపారు.



సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో, దాదాపు 18, కిలోమీటర్ల మేరకు ఈ లైన్‌ను కోతపేట సబ్-స్టేషన్, బయ్యారం మండల దిశగా ప్రతిపాదించి, అమలు చేసినట్లు విజయేందర్ రెడ్డి తెలిపారు.

ఈ ఇంటర్‌లింకింగ్ లైన్ ప్రారంభంతో, 33 కేవీ గుండ్రాతిమ్మడుగు ఫీడర్‌పై ఉన్న ఓవర్‌లోడ్ సమస్య గాగణనీయంగా తగ్గుతుందని పాల్గొన్న అధికారులు తెలిపారు.

ప్రత్యామ్నాయ ఫీడర్ ఏర్పాటుకు అవకాశం కలిగి,వ్యవస్థ విశ్వసనీయత మెరుగై, వినియోగదారులకు నిరవధిక విద్యుత్ సరఫరా అందేలా జరిగిందని పాల్గొన్న విద్యుత్ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి, ఎస్ ఈ సూపరింటెండింగ్ ఇంజనీర్ హీరాలాల్, డి ఈ మహబూబాబాద్ రమేష్, సుమన్, ఏ ఈ లు మహేంద్ర బాబు, ఏ ఈ మధు, సబ్ఇంజనీర్ సంబమూర్తి, ఫోర్‌మన్ ఏ ఎల్ ఎం ఎస్ లు మరియు సంబంధిత వినియోగదారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి




**- వరంగల్ పార్లమెంటు సభ్యులు అండ్ దిశా కమిటీ చైర్మన్ డా కడియం కావ్య.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 18: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ కమిటీ సమావేశం డా కడియం కావ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్సీడీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. గుర్తించిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులు అరిజం ఆరోగ్య ఆర్టిజం సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు.కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓ గా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంధాల య సంస్థ ఛైర్మన్ రాజబాబు, డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రాంట్ ఇన్ ఎయిడ్ పథకం 2025-26కౌమార అభివృద్ధి కార్యక్రమము

మహబూబాబాద్,నవంబర్.18.టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) భారత ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ పథకం కింద 2025- 26 సంవత్సరానికి జాతీయ యువత మరియు కౌమార అభివృద్ధి కార్యక్రమము(ఎన్ పి వై ఏ డి) పథకం కొరకు నవంబర్ 1 నుండి నవంబర్ 30 వరకు అర్హతలు కలిగిన వారు ప్రతిపాదనలను చేసుకొనుటకు



కోరినారు. మరియు ఎన్జీవో దర్పన్ పోర్టల్ లో నమోదు చేసుకున్న మరియు చెల్లుబాటు అయ్యేవరకు ప్రత్యేక దర్పణం ఐడిని ప్రాసెస్ చేసి సంస్థలు మాత్రమే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కావున, మహబూబాబాద్ జిల్లాలోని అర్హులైన వారు పై నిముషాలను దృష్టిలో ఉంచుకొని ఎన్ పి ఓ లు ఎన్జీవోలు పైన తెలిపిన వెబ్సైట్ నందు ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోగలరని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**-మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేదించాలి**

**- జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్**

రామగుండం నవంబర్ 18,( నిజం న్యూస్)డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాశాము మొత్తం భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి వేణు,డీసీపీ కరుణాకర్ లతో కలిసి జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని,డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ,మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువంటి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించవద్దని కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో.. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి .వనజ,ఏసిపి గజి కృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వణికిస్తున్న చలి పులి- ఒకరు మృతి

**- కొత్తగూడ మండలం లో చలితీవ్రత మానవ ప్రాణాలు తీస్తోంది**



కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 18మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో చలి తన దాడిని మరింతగా పెంచుకుంది. గత కొన్ని రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. తెల్లవారుజామున నమోదవుతున్న దుర్భరమైన చలిగాలులు వృద్ధులు, రోగులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ఈ నేపథ్యంలో చలి తీవ్రతను తట్టుకోలేక కొత్తగూడకు చెందిన జిమ్మిడి వెంకటయ్య (65) మంగళవారం ఉదయం మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తెల్లవారుజామున హఠాత్తుగా శరీరం అతిగా చల్లబడటంతో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ౦ మండల పరిధిలో గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు ఇళ్ల బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొంది. వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.పెరుగుతున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రజలకు జాగ్రత్తల పాటించాల్సిందిగా సూచిస్తున్నారు.

# ఏఎస్ఐగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్

జడ్చర్ల మండల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ముదిరాజ్ ఏఎస్ఐగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ జానకి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే నిబద్ధత, క్రమశిక్షణతో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధుల్లో రమేష్ చూపుతున్న నిజాయితీ, సేవాభావం గుర్తించి ఉన్నతాధికారులు ఈ పదోన్నతి మంజూరు చేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.



# పత్తి కొనుగోలు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఎందుకు?... బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

జడ్చర్ల నవంబర్ 18, (నిజం చెపుతాం) పత్తి కొనుగోలు పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనిర్లక్ష్యం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి పేర్కొన్నారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం పత్తి రైతులకు శాపంగా మారిందని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతన్నలు తమ పత్తిని కొనుగోలు చేసే దిక్కు లేక ఆందోళన చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం



ఒత్తిడి తీసుకువచ్చి సిసిఐ నిబంధనలను సడలించి రైతుల వద్ద మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడికల్ యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పిట్టల మురళి, బీఆర్ఎస్ నాయకులు ప్రనిల్ చందర్, శంకర్ నాయక్, ఇంతియాజ్, కొండల్, రవి నాయక్, సాగర్, కరాటే శ్రీను, రఫీ, పత్తి రైతులు పాల్గొన్నారు.

# వార్డులో విద్యుత్ సమస్యలపై అధికారులతో కౌన్సిలర్ పర్యటన





జడ్చర్ల నవంబర్ 18, (నిజం చెపుతాం)మంగళవారం 9వ వార్డులోని విజయనగర్ కాలనీలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులుఎస్ ఈ రమేష్ డి ఈ చంద్రమౌళిఏడి చంద్రశేఖర్ ఏ.ఈ వెంకటేష్ హరిచంద్ర నాయక్లైన్ మెన్ రాధాకృష్ణ లైన్ ఇన్స్పెక్టర్ మల్లేష్ సతీష్ రఘు స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహన్ తో పాటు కరెంటు లైన్లు కావలసిన కొత్త ట్రాన్స్ఫారంలో లోని వివిధ వార్డులలో శంకరాయపల్లి తండాలో చేకూరి బాలమ్మ గుడిసెల్లో జయప్రకాష్ నగర్ లో అశోక్ నగర్ కాలనీలో నక్కల బండ తండాలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఈరోజు ఉదయం ప్రజా బాట చేపట్టడం జరిగింది ముఖ్యంగా విచ్చేసిన విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సత్వర పరిష్కారం చేసి ప్రజలకు మెరుగైన కరెంటు సప్లై ని ఇస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహాన్ ఆధ్వర్యంలో మరియు కాలనీ సీనియర్ ప్రముఖులు ఆశీర్వాదం సాయి చైతన్య స్టీల్స్ వెంకటరామిరెడ్డి మరియు అబ్దుల్ బారి అఖిల్ కాంగ్రెస్ నాయకులు కమలం శేఖర్ కృష్ణ రావు సన్నీ తదితరుల కాలనీవాసులు పాల్గొన్నారు

# పత్తి రైతులను రక్షించండి..

**- కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

రామగుండం నవంబర్ 18, (నిజం న్యూస్)పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ పత్తి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. 2025%-%26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో,కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ జీ కి ఎంపీ అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు.సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ పేర్కొన్నారు.ఈ అంచనా రాష్ట్రంలోని, 33 జిల్లా కలెక్టర్లు మరియు వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారు.పత్తి కొనుగోలు మొత్తం విలువ రూ.52.25 కోట్లు,అందులో రు.15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయి.ఇప్పటికే మోంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు.అదేవిధంగా,పత్తి మిల్లర్లు %డ% ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, ఎల్ 1/ఎల్ 2 విభజన సమస్య,స్లాట్ బుకింగ్ కష్టాలు,జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్,176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు,సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు.ఎంపీ వంశీ కృష్ణ ప్రధాన డిమాండ్లు రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలి2మాయిశ్చర్ పరిమితిని 20% వరకు సడలించాలిమిల్లర్లు %డ% ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.ఈ చర్యలతోనే రైతులకు న్యాయమైన ధరలు మరియు సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,





**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్,నవంబర్,18,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా పర్యటించారు, మండలంలోని మూడుపూగల్, అయోధ్య,ఆమనగల్, ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని, సన్న వడ్లు, దొడ్డు వడ్లు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు, కొనుగోళ్లు చేసి వెంట వెంటనే తరలించాలని వాతావరణ మార్పులు తదితర అంశాలపై రైతులకు సమాచారం అందించాలని సూచించారు,రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరితగతిన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు,కేంద్రాలలో ధ్యానం వచ్చే వివరాలు రిజిస్టర్ గన్ని సంచుల రిజిస్టర్, రైతుల వారి కొనుగోళ్ల చెల్లింపుల రిజిస్టర్,రవాణా, స్టాక్ రిజిస్టర్, లను పరిశీలించి రైతులతో మాట్లాడారు,ప్రత్యేక అధికారులు, అన్ని కేంద్రాలను పరిచిలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ తనిఖీల్లో ఏడీఏ శ్రీవాసరావు, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఏవో తిరుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రమాదాల నివారణ,ప్రజల ప్రాణాల భద్రత, సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

రామగుండం నవంబర్ 18, (నిజం న్యూస్) వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా,రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం లో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని,రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్,మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో,రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని,ప్రయాణాలు చేయకుండా,అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు.రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ



కావున రోడ్లు,హైవేలు, జంక్షన్లు,సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా %డ% ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు,వాహనదారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు:అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారురోడ్ల పక్కన,నేషనల్ హైవేలు,జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదు.వాహనం లో సాంకేతిక లోపం కారణంగా.. నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి,సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ,భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు,ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

# ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే నా.. లక్ష్యం






**- శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్**

**- కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**

రామగుండం నవంబర్ 18,( నిజం న్యూస్)అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్య%శీ%. ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటాను.మొత్తం 4,33,50,228 విలువ గల కళ్యాణ లక్ష్మి %డ% షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.కేవలం రామగుండం కార్పొరేషన్ లో ఇప్పటివరకు నాలుగు కోట్ల 33 లక్షల 50వేల 228 తో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఎమ్మెల్యేకి క్యాంపు కార్యాలయంలో.. మంగళవారం రోజున, రామగుండం కార్పొరేషన్ చెందిన 433 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.4,33,50,228,విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి, పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు. ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా.. చేయడమే నా లక్ష్యం.అంతర్గం మండలంలో..రెండు కోట్లతో మరియు పాలకుర్తి మండలం లో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తాం.రామగుండం శాసనసభ్యులు మాట్లాడుతూ...ఈ నగరాన్ని అభివృద్ధి చేయాలి అనే,ఆలోచనతో ముందుకు వెళుతున్న.ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నాం.ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ..ముందుకు వెళ్తున్నాం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు,ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు.రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నాం. అదేవిధంగా సింగరేణి 25 కోట్లతో నిధులతో సింగరేణి క్వార్టర్స్ ఏరియాలో రూట్స్ మరియు డ్రైనేజి వేస్తున్నాం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు బుద్దుల శ్రీధర్ బాబు సహకారంతో.. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తాను.ఈ కార్యక్రమంలో.. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో సజెషన్ బాక్స్ ఏర్పాటు

జడ్చర్ల నవంబర్ 18, (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఆదేశాల మేరకు మరియు లక్ష్మారెడ్డి, కమిషనర్ సూచన మేరకు ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా తేదీ 20.11.2025 రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పురపాలక కార్యాలయం నందు పిల్లలు, విద్యార్థులు చే సలహాలు




సూచనలు స్వీకరించబడును మరియు ఆరోజు మున్సిపల్ కార్యాలయం జడ్చర్లలో సజెషన్ బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ బాక్స్ లో మీ యొక్క సందేహాలను, సూచనలను పేపర్ పైన రాసి బాక్స్ లో వేయగలరు. మరియు కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సూచనలు చేయగలరు అని కమిషనర్ తెలియజేశారు హెల్ప్ లైన్ మరియు వాట్సాప్ నెంబర్ 91 54784095

# మున్సిపల్ చైర్మన్ గా ఏడాది అయినందుకు ప్రజలందరికీ శుభాకాంక్షలు.. చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు

జడ్చర్ల నవంబర్ 18 (నిజం చెపుతాం) నేటి తో నేను చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసి ఒక సంవత్సరం అవుతుంది.ఈ సంవత్సర కాలంలో మున్సిపాలిటీ లో ని 27 వార్డులలో మునిసిపల్ నిధులు 05 కోట్ల 58 లక్షలు పెట్టి పనులు చేయించడం జరిగింది.అలాగే ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వివిధ శాఖల నుండి 48 కోట్ల రూపాయల నిధులు అన్ని వార్డులలో సి సి రోడ్లు, డ్రైన్లు, స్టోర్మ్ వాటర్ డ్రైన్లు మరియు పార్కుల అభివృద్ధి కి నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది.కేవలం ఒక సంవత్సరం కాలం లో దాదాపు 53 కోట్ల రూపాయల పనులు చేపట్టడం జరిగింది. పట్టణాన్ని ఒక మోడల్ నగరంగా తయారు చేయాలని మన ఎమ్మెల్యే ఆలోచన ఇంత తక్కువ సమయం లో ఇన్ని నిధులు తెచ్చి మన మున్సిపాలిటీకి సహకరిస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి , అలాగే నాకు సహకరిస్తున్న నా తోటి వైస్ చైర్పర్సన్ మరియు కౌన్సిలర్లకు, అందరికి ధన్యవాదాలు. తెలియజేసుకుంటున్నాను అని చైర్మన్ తెలియజేశారు



# గోర్ మళావో-2025 ను విజయవంతం చేయండి

**- గోర్ సేన డివిజన్ అధ్యక్షులు మత్రు రాథోడ్.**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 18 (నిజం న్యూస్)నర్సంపేట స్థానిక పోలీస్ స్టేషన్ లో గోర్ మళావో 2025 కార్యక్రమ పోస్టర్ ను గౌరవ ఎస్ హెచ్ ఓ రవికుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో వివిధ రాష్ట్రాల నుండి గోర్ బంజార ప్రజలు మహారాష్ట్రలోని దార్వాలితాలూకాలో జరిగే గోర్ మళావో లో పాల్గొని వారి సంస్కృతి సంప్రదాయాలను ఐక్యతను చాటి చెప్పేలా వారి కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో మన తెలంగాణ రాష్ట్రం నుండి అదేవిధంగా వరంగల్ జిల్లా నుండి ప్రత్యేకంగా నర్సంపేట డివిజన్ నుండి నుండి గోర్ బంజార ప్రజలు అధిక



సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా గాయకులు బోడ కిషన్ నాయక్ , గోర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ధారావత్ కిషన్ నాయక్, గోర్ సేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోడా బాబు నాయక్, గోర్ సేన కార్యకర్తలు లింగా నాయక్, సురేష్ నాయక్, జీవన్ నాయక్, భధ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు